1
నవతెలంగాణ
వరంగల్-ములుగు
శనివారం అక్టోబర్12, 2024

ఏనుగల్లును రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌ను రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు తొర్రి పద్మ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏనుగల్ అన్ని గ్రామాలతో భౌగోళికంగా మౌలిక సౌకర్యాలకు, వనరులకు ప్రధాన కేంద్రంగా వుందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూతన మండలంగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తొర్రి కుమారస్వామి, నాయకులు ధోని సంపత్, మాసాని భాస్కర్, మాసాని బిక్షపతి, మంకాల శ్రీనివాస్, మాసాని నిరంజన్, మాసాని ప్రదీప్, మంద రాజు, గాలి స్వామి, అక్కల అనిల్, హేమ, దేవేందర్, రాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం




నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులు తమ నైపుణ్యంతో రంగురంగుల పూలతో అలంకరించి పేర్చిన బతుకమ్మలను ఉత్తమ బతుకమ్మలుగా ఎంపిక చేసి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.3116 తుంగ ఈశ్వరమ్మ, ద్వితీయ బహుమతి రూ.2116 పంజాల వసంత, తతీయ బహుమతి రూ.1116 అనపర్తి హైమావతిలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూసం రామచంద్రు చేతుల మీదుగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది కరుణాకర్ పాల్గొన్నారు.

లింగంపల్లిని నూతన జీపీగా ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన స్థానికులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో విలీనమైన లింగంపల్లిని వేరు చేసి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని శుక్రవారం స్థానిక ప్రజలు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు ఎమ్మెల్యేతో మాట్లాడారు. 2018 నూతన చట్టం ప్రకారం 900కు పైగా జనాభా కలిగిన లింగంపల్లిని నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. తమ గ్రామం ఏనుగల్‌లో వీలినమై వున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలు దూరంగా ఉన్నాయని అన్నారు. గ్రామమంచాయతి, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం, గ్రంథాలయం,వెటర్నరీ ఆసుపత్రి, తదితర ప్రభుత్వ సంస్థలు దూరంగా ఉండటం వల్ల పలు ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. జనాభా ప్రాతిపదికన గుర్తించి వెంటనే నూతన జీపీగా మార్చేందుకు ప్రభుత్వానికి వారధిగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అరిగెల రామకృష్ణ, మాసాని భాస్కర్, రవీందర్, సుధాకర్, కమల్‌హసన్, గౌరారపు రాజు, ఇమ్మడి శంకర్, సిరిపోతు నరేందర్, గొల్లపెల్లి రాజు, చిర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో మౌర్య ధనలక్ష్మి గుండె పోటుతో మరణించారు. వడ్లకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు పంతంగి రాకేష్, పంతంగి ఉప్పలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం పీఏసీఎస్ ఛైర్మెన్ మనోజ్‌కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థి సాయం అందించారు. ఆయనతో పాటు వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు, మాజీ ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, కరిమిళ్ల దుర్గారావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పట్టాపురం వెంకటరాజు, యూత్ అధ్యక్షులు బైరి మహేష్, ఎల్లగౌడ్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు



నవతెలంగాణ-పర్వతగిరి

వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉంటుందని, విద్యార్థులు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలనే ఆలోచనతో మోడల్ స్కూల్ వృత్తి విద్య ఉపాధ్యాయులు ఆకులపెల్లి ప్రశాంత్ తెలిపారు. పర్వతగిరి మోడల్ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీదేవి,గ ఇంచార్జ్ భవాని అనుమతితో శుక్రవారం కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. 10రోజుల పాటు విద్యార్థులకు ఇంటర్ షిప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తిరుమల ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌లో ఫ్లెక్సీ ప్రింటింగ్, ఫొటోషాప్ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ఆరుగురు ఓకేషనల్ విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం భవిష్యత్తులో ఎంతో ఉయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఓకేషనల్ ఉపాధ్యాయులు ఆకులపెల్లి ప్రశాంత్, తిరుమల ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమాని,దాడి ప్రశాంత్, విద్యార్థులు సంతోష్, సిద్దు, రాహుల్, బైరి.వెంకట రామకృష్ణ, శ్రీనివాస్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.


దసరా వేడుకలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

తూర్పు కోట దసరా కమిటీ ఆధ్వర్యంలో నేడు (శనివారం) కోట దర్వాజా వద్ద దసరా వేడుకలను వైభవంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భోగి సురేష్ అన్నారు. శుక్రవారం రావణాసురవధ, దసరా నిర్మాణ పనులను అధ్యక్షుడు భోగి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దసరా ఉత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కందిమల్ల మహేష్, బోయిన దూడయ్య, బేడిద వీరన్న, చందర్, రాంబాబు, రమేష్, ధర్మరాజు, శ్రీధర్, రమేష్, శ్రీనివాస్, అమర్, కుమార్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

'కొండా' సహకారంతో ఉత్సవాలు జయప్రదం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కొండా దంపతుల సహకారంతో 19వ డివిజన్ దుస్సకుంట వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాలు జయప్రదం అయినవని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లకొండ హరి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గుర్రపు డెక్కతో, చెత్తాచెదారంతో ఉన్న దుస్సకుంట చెరువును మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సందర్శించి, ప్రత్యేకంగా నిధులు కేటాయించి, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పరిచారన్నారు. ఈ సందర్భంగా కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. దుస్సకుంట వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని గురువారం రాత్రి స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లకొండ హరికుమార్ ఆవిష్కరించారు.

ఇంతేజార్‌గంజ్ సీఐ షుకూర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇంతేజగంజ్ సీఐగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎంఏ షుకూర్‌ను శుక్రవారం వివేకానంద కాలనీకి చెందిన వివేక వాహిని ఉత్సవ సమితి అధ్యక్షుడు ఊరటి రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేక వాహిని కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

విజయదశమి శుభాకాంక్షలు

సీపీఐ(ఎం) గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల ప్రజలకు, అధికారులకు, మహిళలకు, విద్యార్థులకు, యువతకు సీపీఐ(ఎం) పసర గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి నాగరాజు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో దుర్గాష్టమి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నాగరాజు మాట్లాడారు. చెడుపై మంచి సాధించిన విజయమే ఈ దుర్గాష్టమని అన్నారు. ప్రధానంగా మహిళలు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను అవినీతిని అత్యాచారాలను ఎదిరించే దిశగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. అన్యాయం అవినీతి జరిగినప్పుడు తిరుగుబాటు చేసే విధంగా ఎదిరించి ప్రశ్నించే విధంగా తయారు కావాలని అందుకు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు రాజు మంచోజు బ్రహ్మచారి సప్పిడి ఆదిరెడ్డి బుర్ర శ్రీనివాస్ సోమ మల్లారెడ్డి, జిట్టబోయిన అరవింద్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, గొర్ల శ్రీనివాస్, దేవరాజు గట్టు కృష్ణ పాల్గొన్నారు.

మోడుబారుతున్న పల్లెలు..పార్ట్ టైం జాబ్‌లా వ్యవసాయం

రైతులను కాపాడే చట్టాలు తేవాలి..
అతివృష్టి, అనావృష్టితో రైతన్న ఆగమాగం
కానరాని ఆహార పంటలు
పప్పుదినుసులు, చిరుధాన్యాలు దిగుమతి చేసుకునే పరిస్థితి



నవతెలంగాణ-నెక్కొండ

దేశానికి పల్లెలే పట్టుగొమ్మలని మహాత్మాగాంధీ ఇచ్చిన నినాదం తెలంగాణలో పూర్తిగా కనుమరుగు కానున్నది. రానున్న రోజుల్లో పల్లెలన్నీ ఖాళీ కాబోతున్నాయి. ప్రధాన రహదారికి కొద్ది దూరంలో ఉండే గ్రామాల ప్రజలు ఉన్న ఇండ్లను వదిలేసి రోడ్డును ఆనుకుని ఇళ్లు కట్టుకుంటున్నారు. దీంతో అసలు ఊరు ఖాళీ చేసిన ఇళ్ల మొండి గోడలు మినహా మనిషి అన్నవారే కనిపించకుండా పోయే పరిస్థితి కనిపించనున్నది. నిజానికి దేశ జనాభాలో 80శాతం వ్యవసాయదారులే, వీరిలో రైతులు, వ్యవసాయ సంబంధిత పనులలో పనిచేసే వారు ఉన్నారు. కానీ, ఉన్న ఊళ్లో ఉపాధి అవకాశాలు పరిమితంగా ఉండటం, నగర జీవనశైలి, పిల్లల చదువులు, ఉపాధి మార్గాలు వెతుక్కుంటూ పల్లెవాసులు నగరాలకు తరలుతున్నారు. ఊళ్లో ఏం ఉన్నది? అనుకుంటూ పట్టణాలు, నగరాలకు వచ్చి వాచ్‌మెన్, అడ్డా కూలీలుగా అవతారమెత్తుతున్నారు. సొంతూళ్లో కూర్చుని గంజి తాగడం కంటే నగరాల్లో పరిగెత్తుతూ పాలు తాగడం మంచిది అన్న అభిప్రాయం అందరిలో కలుగుతున్నది. పల్లె వాతావరణం కనుమరుగయ్యేందుకు మరెంతో కాలం లేదన్నది మాత్రం కళ్లెదుటే కనిపిస్తున్న వాస్తవం. పల్లెలు కన్నీరు పెడుతున్న పరిస్థితులపై ప్రత్యేక కథనం...

వ్యవసాయంపై తగ్గుతున్న ఆసక్తి

గతంలో వ్యవసాయానికి మనుషుల కొరత ఉండేదికాదు. నేడు భూమి కౌలుకు ఇవ్వడం పెరిగింది కానీ, గతంలో ఎవరికివారే పొలం చేసుకునేవారు. దీంతో పొలం పనులకు మనుషులు అవసరం అయితే ఊళ్లో నలుగురైదుగురిని అడిగితే కనీసం ఇద్దరు ముగ్గురన్నా వచ్చేవారు. మళ్లీ వాళ్లకు ఏదైనా అవసరం వస్తే వీళ్లు సాయపడేవారు. దీంతో యంత్రాలతో అవసరం లేకుండా అందరూ సమిష్టిగా పనులు చేసుకునేవారు. ఒకరికి ఒకరు తోడుగా ఉండేవారు. కానీ నేడు పరిస్థితి మారిపోయింది. ప్రతి వ్యవసాయ పనికి యంత్రాలు రావడంతో మనుషులతో పని అవసరమే లేకుండా పోయింది. పైగా మానవ సంబంధాలు కూడా తగ్గిపోవడంతో ఆర్థికంగా భారమే అయినా యంత్రాలపై ఆధారపడటం పెరిగిపోయింది. అదే సమయంలో వ్యవసాయం చేసే కుటుంబాల సంఖ్య చాలా తగ్గుతున్నది. ప్రస్తుత తరంలో ఊళ్లలో వ్యవసాయం చేసే వారిలో 25 ఏండ్లలోపువారు ఒక్కరు కూడా ఉండటం సందేహమే. అంతగా వ్యవసాయంపై రైతుల్లో ఆసక్తి తగ్గిపోయింది. అందరూ చదువుకుని ఉద్యోగాలు చేసుకోవడమే మంచిది అన్న భావనలో ఉన్నారు. ఫలితంగా రైతులు కూడా తమ పిల్లలను వ్యవసాయం వైపు ప్రోత్సహించడం మానేశారు. ఉన్న భూమిని కౌలుకు ఇవ్వడమో లేకపోతే అమ్మేసి పట్టణాల్లో ఉంటూ పిల్లలను చదివించుకుంటూ చిన్నా, చితక పనులు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నారు.

అతివృష్టి, అనావృష్టితో రైతన్న ఆగమాగం

పల్లెల్లోని రైతులు అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు తట్టుకోలేక పోతున్నారు. అతివృష్టి వచ్చినా, అనావృష్టి వచ్చినా వ్యవసాయం కకావికలం అయిపోతున్నది. వ్యవసాయంపై ఆధారపడిన వేలమంది రైతులు గ్రామాలు వదిలేసి ఎక్కడ ఉపాధి దొరికితే అక్కడికి వలస వెళ్లి పోతున్నారు. అది బెంగుళూరు అయినా కేరళ అయినా హైదరాబాద్ అయినా కేవలం బతకటానికే బయలు దేరుతున్నారు. తెలంగాణ నుంచి వలసలు 1930 నుంచే ప్రారంభమయ్యాయి. అయితే 1970 నుంచి జరిగిన అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో జరిగిన మార్పులు, చమురు ధరలు పెరగడం అంతర్జాతీయంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన



మార్పులు, వలసలను మరింత ప్రోత్సహించాయి.

తగ్గిపోతున్న ఆహార ఉత్పత్తులు

రైతులు పల్లెలను వదిలి వెళ్తుండడంతో వ్యవసాయం చేసే వారి సంఖ్య కూడా తగ్గుతున్నది. దీంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు అడ్డగోలుగా పెరిగిపోతున్నాయి. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది. పూర్వం రైతులు వరి, పెసర, కంది, సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు, పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయంపోషక విధానం ఉండేది. కానీ ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందంటే కారణం వ్యవసాయం కుంటుపడటమే.

పెరుగుతున్న హాఫ్ ఫార్మర్స్

మరోవైపు రాష్ట్రంలో హాఫ్ ఫార్మర్స్ సంస్కృతి చాలా వరకు పెరిగిపోతున్నది. అంటే.. పిల్లల చదువు నిమిత్తం లేదా ఉపాధి నిమిత్తం పెద్దపెద్ద నగరాలకు వలస వచ్చిన రైతులు. తమ పల్లెల్లోని వ్యవసాయాన్ని కొందరు అలాగే కొనసాగిస్తున్నారు. అయితే వారంలో వారు ఐదు రోజులు సిటీల్లో ఉంటే మరో రెండు రోజులు పల్లెలకు వెళ్లి వ్యవసాయం చూసుకుంటున్నారు. కొంతమంది మాత్రం ఉన్న భూమిని అమ్ముకోలేక కౌలుకు ఇచ్చేస్తున్నారు. సొంత భూమిని చూసుకునేందుకు మాత్రం ఎప్పుడో వీలు చిక్కినప్పుడల్లా గ్రామాలకు వెళ్లి వస్తున్నారు. రైతులు సొంతూరిలో ఉంటే వరి వంటి ప్రధాన సాగుతో పాటు చెలకలు పెరడులో ఉద్యానపంటలు వేసేవారు. బర్రెలు, ఆవులను పోషించేవారు. దీంతో కూరగాయలు, పాల ఉత్పత్తులకు పల్లెల్లో లోటు లేకుండా ఉండేది. కానీ, ఇప్పుడు వ్యవసాయమే పార్ట్ టైమ్ ఉద్యోగంగా మారడంతో ఉద్యానపంటలు, పాడిపోషణలకు అవకాశమే లేకుండా పోతున్నది. ఫలితంగానే కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

కార్పొరేట్ కబ్జాలోకి వ్యవసాయం




ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని రైతులకు లబ్ధిచేకూర్చే పథకాలు తీసుకురాకపోతే భవిష్యత్తులో వ్యవసాయం పూర్తిగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోవడం ఖాయంగా కనిపిస్తున్నది. ఇప్పటికే రైతు కుటుంబాలు వ్యవసాయాన్ని వత్తిగా తీసుకోవడం మానివేశాయి. భవిష్యత్తులో ఇదే కొనసాగితే రైతుల భూములు కార్పొరేట్ కంపెనీలు గంపగుత్తగా భూముల్ని ఆక్రమించి వ్యవసాయాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుంటాయి. రంగురంగుల ప్యాకెట్లలో ఉత్పత్తులను ఆకర్షణీయంగా కనిపించేలా చేసి దేశప్రజలను దోచుకుంటాయి. పరిస్థితి అక్కడిదాకా రాకుండా ప్రభుత్వాలే అప్రమత్తం కావాలి. రైతును కాపాడేలా చట్టాలు తేవడమే కాకుండా వారికి అవగాహన కల్పించేలా వ్యవస్థలు పని చేయాలి.

ఉమ్మడి వరంగల్‌లో 4 'ఇంటిగ్రేటెడ్' స్కూళ్లకు శంకుస్థాపన

ప్రతిష్టాత్మక పథకంలో ఉమ్మడి వరంగల్‌కు ప్రాధాన్యత..





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' పథకంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4 రెసిడెన్షియల్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయి. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలో రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ములుగులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, భూపాలపల్లిలో వరంగల్ ఎంపి కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి రెసిడెన్షియల్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. దసరా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రంలో తొలిదశలో 28 రెసిడెన్షియల్స్‌కు శుక్రవారం శంకుస్థాపన చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, 4 నియోజకర్గాలకు తొలిదశలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పాఠశాలలు మంజూరు కావడం విశేషం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మహిళా మంత్రుల నియోజక వర్గాలకు ఈ పాఠశాలలు దక్కాయి. స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణరావులు సైతం ఈ పాఠశాలలను తొలిదశలోనే దక్కించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఒక్కో పాఠశాలకు రూ.125 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక్కో రెసిడెన్షియల్‌లో 2,560 మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులతో నడుపనున్నారు. డిజిటల్ లైబ్రరీ, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు తదితర అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన చేయడానికి నిర్ణయం తీసుకున్నారు.

ఉమ్మడి వరంగల్‌కు తొలిదశలోనే 4 స్కూల్స్

రాష్ట్ర ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో 119 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. తొలిదశలో ఎంపిక చేసిన రెసిడెన్షియల్స్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు అవకాశం దక్కడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయస్థాయిలో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తగు కార్యచరణను రూపొందించింది. 20-25 ఎకరాలలో ఏర్పాటు చేసే ఈ స్కూల్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో అంతర్జాతీయస్థాయిలో విద్యాబోధన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. రాష్ట్రంలో 1,023 ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు ఇప్పటికే వుండగా, ఇందులో 662 పాఠశాలలకు సొంత భవనాలు లేకపోవడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో విద్యారంగంలో నూతన శకం ఆరంభ మైనట్లేనని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఒకే ఊరిలో 8 మందికి ఉపాధ్యాయ కొలువులు

సన్మానం చేసిన గ్రామ, ఉద్యోగ వ్యాపార, వ్యవసాయదారుల సంఘం



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ నియామక ఫలితాల్లో చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన 8మంది యువతీ, యువకులు ఈ ఘనత సాధించి ఉప్పరపల్లి గ్రామాన్ని చరిత్రపుటల్లో లిఖించారు. శుక్రవారం రోజున ఉప్పరపల్లి ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి నూతన ఉపాధ్యాయులను వారి తల్లిదండ్రులను గ్రామపంచాయతీ ఆవరణంలో సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ మాటూరి కొమురయ్య, తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘం అధ్యక్షులు కొన్‌రెడ్డి మల్లారెడ్డి, ఊడుగుల రాజమౌళి, మాజీ సర్పంచ్ పార్వతీ వెంకటేశ్వర్లు, వెంకట్ రాములు, గుబ్బల మహేందర్ రెడ్డి,అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు పరికీ మధుకర్,మాడుగుల కుమారస్వామి,చిలపాక స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ,వ్యాపార, వ్యవసాయ దారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని ఎనిమిది మంది నూతన ఉపాధ్యాయులు నిరుపేద పిల్లలకు విద్యను దానం చేసి గ్రామ అభివృద్ధికి పాటు పడాలని, అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన మీరంతా ఇంకా ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, మాటూరి కొమురయ్య, ఉడుగుల రాజమౌళి, అంద పార్వతీ వెంకటేశ్వర్లు, అందే వెంకట్ రాములు, బొమ్మల మహేందర్‌రెడ్డి, సజన్ రెడ్డి సురేష్ కిరణ్ మనోజ్, ఎండి అబ్దుల్ షరీఫ్, తల్లి తండ్రులు మెరుగు బాబు పూలమ్మ, సంగెం కుమారస్వామి జ్యోతి, పులి చేరు బిక్షపతి భారతమ్మ, బోదె జీవన్‌రెడ్డి లక్ష్మి, బొమ్మెర కొమ్మాలు కొమరమ్మ, కొన్‌రెడ్డి మహేందర్‌రెడ్డి రుద్రమదేవి, పల్లకొండ రవీందర్ భాగ్య, కుక్కల వేణు, చిలపాక స్వామి అనితతో పాటు వట్టే రవికిరణ్‌రెడ్డి, గుల్లేపల్లి కరుణాకర్, వట్టే శ్రీనివాస్, రెడ్డబోయిన కరుణాకర్, పవన్, సుమన్, చింటూ, సారయ్య, నగేష్, రాజులతో పాటు గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారులతో పాటు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని అభినందించారు.


ఈ నెల 17న ఓంకార్ 16వ వర్ధంతి

నవతెలంగాణ-గీసుగొండ

ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపక నేత అమరజీవి మద్ది కాయల ఓంకార్16వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. 11-10-2024 రోజున మచ్చాపురం ఓంకార్ స్తూపం వద్ద 16వ వర్ధంతి సభ కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ మచ్చాపురం స్తూపం వద్ద జరిగే వర్ధంతి సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంకణాల మల్లికార్జునరావు, బండి బుచ్చయ్య, సోమిరెడ్డి రవీందర్, గూడ సురేష్, గూడ సాయిరాం,కామ్రేడ్ పెండ్యాల మల్లయ్య, పులిచెరు సుధాకర్, ఎండి ఖలీల్, కల్వచర్ల రాజమౌళి, జక్కుల రాజు, గాదం ఐలయ్య, జిర్ర కనకయ్య, గోనె వెంకటేశ్వర్లు, గాదం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

'రావణాసురవధ'కు రావాలని సీతక్కకు ఆహ్వానం

శాలువాతో సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు




నవతెలంగాణ-ములుగు

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగులో శనివారం నిర్వహించే రావణాసురవధ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ను ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వా నించారు. ధర్మజాగరణ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి సీతక్కను క్యాంపు కార్యాలయంలో కలిశారు. గత 23సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రావణాసురవధ కార్యక్రమ వివరాలను మంత్రికి వివరించారు. అయితే గతంలో రావణాసురవధ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క అప్పటి జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు రాసమల్ల శివాజీ, కన్వీనర్ పాడ్య కుమార్, ప్రధాన కార్యదర్శి గందె రాజు, పబ్లిసిటీ ఇన్‌చార్జి సుమన్ పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరీష్



నవతెలంగాణ-వాజేడు

వార్షిక తనిఖీలో భాగంగా వాజేడు పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలకు అండగా ఉండాలని, చట్టాల పట్ల వారికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఆదివాసీల ప్రాణాలు బలిగొంటున్న మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలని, ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, వారికి కనీస అవసరాలు కల్పించాలని సూచించారు. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్‌లోని రికార్డ్స్‌ను పరిశీలించి కేసుల నమోదు వాటి స్థితి గతులను తెలుసుకుని, పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సీఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై హరీష్ , ఎస్ఐ-2 ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

'రావణాసురవధ' ఉత్సవానికి రావాలని జడ్జి కన్నయ్యలాల్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

ములుగులో ఈ నెల 12న జరిగే రావణాసురవధ ఉత్సవానికి ములుగు జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ టి.కన్నయ్యలాల్‌కు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు జడ్జిని కలిసి ఉత్సవానికి రావాలని కోరారు. జడ్జి సానుకూలంగా స్పందించి కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో దుబాసి రమేష్ (బాంబే క్లాత్ స్టోర్), న్యాయవాది చెలుమల్ల రాజేందర్, పాడ్య కుమార్, కొత్త సురేందం పాల్గొన్నారు.

బతుకమ్మ పోటీల్లో నగదు పురస్కారాలు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాట్రపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారంరాత్రి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని బతుకమ్మ పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానంలో నిలిచిన మోట్లపల్లి నిర్మల కిషోర్ కు 5,116, ద్వితీయస్థానంలో నిలిచిన చిర్ర అనురాధ కృష్ణకు 3,116, తతీయ స్థానంలో నిలిచిన జనగాం మమతసాంబయ్యకు రూ.1,116లు నగదు పురస్కారాలను గ్రామ యూత్ నాయకుడు ఆరే ప్రభాకర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజ్మీర ఉమారఘుసింగ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే.గౌస్, ఒంటేరు వీరస్వామి, మందపల్లి భాస్కర్, జగన్, ఎలిషా, జనార్దన్, యూత్ సభ్యులు భగత్, తిరుపతి, అనిల్, అశోక్, సుమన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొప్పుల పెద్దమ్మతల్లి ఆలయ చైర్మన్‌గా రవి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పులలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా మౌటం రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో నూతన కార్యవర్గాన్ని కులపెద్ద మనుషులు ఎన్నుకున్నారు. వైస్‌చైర్మన్‌గా పెండ్యాల కుమారస్వామి, కార్యదర్శిగా శానబోయిన రవి, సహాయ కార్యదర్శిగా పర్షబోయిన చెన్నమల్లు, కోశాధికారిగా బండి రంజిత్, సహాయ కోశాధికారిగా పర్షబోయిన శంకర్, కార్యవర్గ సభ్యులుగా మాడెడ్ల మొగిలి, బయ్య రాజు, పెండ్యాల వేణు, శానబోయిన రవి, గోపురవేన మల్లేష్ ఎంపిక కాగా పూజారి పెండ్యాల పైడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చైర్మన్ రవి తెలిపారు.

గట్లకానిపర్తి గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామ అభివద్ధి కమిటీని శుక్రవారం గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్లు బొమ్మకంటి ముత్యాలు, నాగరాజు, పెద్దిరెడ్డి సుభాష్‌రెడ్డి, సముద్రాల లింగమూర్తి, నరెడ్ల రాంబాబుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు గ్రామానికి వైకుంఠరథం వాహనం సమకూర్చటం గురించి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, స్మశాన వాటిక, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు గురించి పనిచేయాలని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, నాయకులు గుర్రం అశోక్, బుస్స సంపత్, చెన్నబోయిన అజయ్, బొమ్మకంటి రాజేందర్, కుమార్, కర్ణాకర్‌రెడ్డి, రాజేందర్,కర్ణాకర్, శ్రీకాంత్, గోపి, రాజు, రాజకుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి ప్రశాంత్, తుమ్మనపల్లి ప్రేమాజీ, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. గ్రామాభివద్ధికి సహకరించాలని వారు కోరారు.

ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులను కేటాయించి సహకరిస్తానని మాట ఇచ్చినట్లు వారు తెలిపారు.

బాధిత కుటుంబానికి రూ.40వేలు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన జీవనజ్యోతి పొదుపు పరపతి పరస్పర సహాయ సహకార సంఘం సభ్యుడు గిరిబోయిన రమణయ్య గుండెపోటుతో ఇటీవలమరణించాడు. విషయం తెలుసుకున్న సంఘ సభ్యులు రూ.40వేలు శుక్రవారం ఆయన కుమార్తె గిరిబోయిన సుష్మిత పేరున ఎస్‌బీఐలో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందించారు. కుటుంబ సభ్యులకు మేమున్నామ ని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బుర్రి మహేందర్, ఉపాధ్యక్షులు గజ్జి మహేందర్, ప్రధాన కార్యదర్శి గజ్జి సురేందర్, కార్యదర్శి గజ్జి రమేష్, గుమ్మడి రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సిద్ధిధాత్రి అలంకరణలో భక్తులకు దర్శనం

నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు తొమ్మిదవ రోజు సిద్ధి ధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఖడ్గమాల, నవవర్ణ అర్చన అలంకారము, శ్రీచక్రఅర్చన, నిత్యాహ్నికము, శ్రీసూక్త పారాయణం, మహానైవేద్యం, నీరాజన మంత్ర పుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు పాతర్లపాటి రవీందర్, మధుకర్ శర్మ, వేదపారాయణ, విక్రాంత్ వినాయకజోషి, నందనంభాను ప్రసాద్‌శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ పాల్గొన్నారు.

ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని జయగిరి గ్రామపరిధిలోని బలరాం తండాలో నూతన ఎమ్మార్వోకాలనీని వర్ధన్నపేట ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించగా కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం జయగిరిలో అనారోగ్యంతో బాధపడుతున్న రాజదుర్గయ్యను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాలనీవాసులు ఐక్యతతో ఉండాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, డైరెక్టర్ పల్లె దయాకర్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, కిషన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాట యోధుడికి అండగా నిలవాలి



- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే.జంగయ్య
- యూటీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్సిరెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న యోధుడు ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు ప్రకటించి తిరిగి ఎమ్మెల్సీగా గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవిలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక యూటీఎఫ్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జంగయ్య, రవి మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో యూటీఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తిరిగి పోటీ చేయనున్నట్లు తెలిపారు. గత ఐదున్నరేళ్లుగా ఉపాధ్యాయుల, అధ్యాపకుల, విద్యారంగ సమస్యల కోసమే కాకుండా, ప్రజాసమస్యల మీద కూడా అలుపెరుగని పోరాటం చేస్తున్న నర్సిరెడ్డివంటి నేతలు చట్టసభల్లో ఉండటం చాలా అవసరమని పేర్కొన్నారు. గడిచిన కాలంలో ఎమ్మెల్సీకి కేటాయించిన అభివృద్ధి నిధులను పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక వసతుల కల్పనకు కేటాయించినట్లు వారు తెలిపారు.

ప్రభుత్వాలు ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో నల్గొండ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించి సమస్యల తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కృషి చేశారన్నారు. 2018 పీఆర్సీ సందర్భంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 30శాతం వేతనాలు పెంపులో నర్సిరెడ్డి కీలక భూమిక వహించారన్నారు. కేజీబీవీలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్‌స్కూల్స్‌లోని సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయులకు తొమ్మిదేళ్లుగా పదోన్నతులు, ఆరేళ్లుగా బదిలీలు లేని సందర్భంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రికి, విద్యాశాఖ అధికారులకు పదేపదే గుర్తు చేయడంతో పాటు, ఎన్‌సీటీఈ అధికారులతో మాట్లాడి టెట్ విషయంపై వివరణ ఇప్పించి పదోన్నతులు కల్పించడంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పాత్ర కీలకమన్నారు. అటువంటి వ్యక్తిని తిరిగి శాసనమండలికి గెలిపించుకోవడానికి ఉపాధ్యాయులు, అధ్యాపకులు సహకరించాలని కోరారు.

ఈసందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ గత ఐదున్నరేళ్లుగా విద్యారంగం, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలోనూ, బయట పోరాటాల సందర్భంగా శక్తి మేరకు కృషి చేశానని, భవిష్యత్తులో అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో టైంటేబుల్‌మార్పు, కేర్ టేకర్ల నియామకం కోసం, కేజీబీవీ సిబ్బంది రెగ్యులరైజేషన్ కొరకు, కనీస వేతన స్కేల్‌కోసం, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ప్రమోషన్ల కొరకు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టుల మంజూరు కొరకు, డీఈవో, డిప్యూటీ ఇ.ఓ, ఎంఈఓ ప్రమోషన్ల కొరకు, మిగిలిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులైజేషన్ కొరకు కృషి చేస్తానని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాస్కుల శ్రీనివాస్, కొప్పిశెట్టిసురేష్, తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌కుమార్ లోడి, ప్రిన్సిపాల్ అసోసియేషన్ నాయకులు ఆసనాల శ్రీనివాస్, టిఎస్ఎంఎస్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండయ్య, మహేష్ , కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరర్ సీనియర్ నాయకులు మధుకర్ రావు, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు విజయ్ మోహన్, హరగోపాల్‌యాదవ్, పాతూరిరాజిరెడ్డి, రవీందర్, వేముల రవీందర్, పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సంజీవయ్య ,రేమిడి మల్లారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఎస్.సదానంద్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తూర్పాని సీతారాం తదితరులు తమమద్దతు తెలియజేస్తూ మాట్లాడారు.

ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, కే.రంజిత్‌కుమార్, మల్లారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు సిహెచ్ రవీందర్ రాజు,పెండెం రాజు, తాటికాయల కుమార్, సుజన్‌ప్రసాదరావు, మురళీకృష్ణ చంద్రశేఖర్ రావు, వాసుదేవరెడ్డి, తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు, మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, సిహెచ్. లింగారావు, తిరునహరి శ్రీనివాస్,జి.విజయ్, గుండు కరుణాకర్ మెరుగు ప్రసన్న, కే.సదానందం నారా శ్రీనివాస్, రమేష్, కుమారస్వామి జిల్లా మాజీ అధ్యక్షులు ఎం.సదాశివరెడ్డి, ఉమ్మడి జిల్లాల మండల బాధ్యులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో సమీకృత గురుకులాలు

- పాఠశాల నిర్మాణ ప్రతిపాదిత స్థల పరిశీలన
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణరాష్ట్రంలో విద్యను బలోపేతం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణస్థలాన్ని ప్రారంభించేందుకు పట్టణంలోని విలీన గ్రామం రాజపేట శివారులో ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రతిష్టాత్మకంగా ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించడం గర్వించదగ్గ విషయమన్నారు.రెసిడెన్షియల్ స్కూల్ లో అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర, ఒకే కుటుంబంగా చదువుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకు అనుగుణంగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి హద్దులు నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఆర్‌డిఓ డాక్టర్ కె.నారాయణ, తహసీల్దార్ వెంకటభాస్కర్, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, మల్లారెడ్డి, మచ్చ సుమన్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యశుద్ధితో పోరాడితే విజయంతథ్యం

- దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



లక్ష్యశుద్ధితో పోరాడితే ఎప్పటికైనా విజయం తథ్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. అక్టోబర్ 12 శనివారం విజయదశమి పండుగను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దసరా రోజున శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించటం, పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేయటం, జమ్మి ఆకును బంగారంగా పంచుకుంటూ అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటడం తెలంగాణకు ప్రత్యేకమైన దసరా పండుగ విశిష్టత అని మంత్రి సురేఖ తెలిపారు.

జగన్మాత దయతో తెలంగాణ రాష్టం అగ్రపథాన కొనసాగాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. విజయ దశమి పండుగ ప్రజలకు విజయాలు చేకూర్చాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈనెల 14న రెజ్లింగ్ ఎంపికలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉమ్మడి వరంగల్ జిల్లా 19 సంవత్సరాల లోపు బాలుర రెజ్లింగ్ ఎంపి కలు ఈ నెల 14న నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా క్రీడలు యువజ న శాఖాధికారి, కళాశాలల క్రీడాసమాఖ్య కార్యదర్శి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ పుట్టిన తేదీ, స్టడీ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఈ పోటీలో ప్రతిభ కనపరిచే క్రీడాకారులను ఈ నెల 15వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపిక చేయను న్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులు తోట శ్యాం ప్రసాద్ 9849210746ను సంప్రదించాలని కోరారు.

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామపంచాయితీ కార్యాలయంలో కార్మికులుగా పనిచేస్తున్న వారికి దసరా పండగ సందర్భంగా చిల్పూర్ దేవస్థాన మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాపునాయక్, కారోబార్ ఆనందం, వెంకట్రాజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సా హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలో గత 25సంవత్సరాలు కాలం నుండి విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పుతోంది సెయింట్ థెరిస్సా పాఠశాల. ఈ నేపథ్యంలో శుక్రవారం పాఠశాలలో 25 సంవత్సరముల క్రితం చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ జాయ్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సేవలందిస్తూ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ వివిధ సంస్థల్లో పనిచేస్తున్నారని దీంతో పాఠశాలలో విద్యానందించిన ఉపాధ్యాయులు గా మేమంతా గర్వపడుతున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాయిస్, వైస్ ప్రిన్సిపల్ రోస్మి, గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సిస్టర్ నిర్మల్, సిస్టర్ ఆన్సిట్, సిస్టర్ టాసి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దసరాను ప్రశాంతంగా జరుపుకోవాలి

- దామెర ఎస్ఐ కొంక అశోక్

నవతెలంగాణ-దామెర



దామెర మండల ప్రజలు దసరా వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఎలాంటి హింసాయుత సంఘటనలకు తావులేకుండా గ్రామాల్లో దసరా నిర్వహించే ప్రత్యేక అధికారులకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. దుర్గాదేవి నవరాత్రి ముగింపు శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. డీజేలు వినియోగిస్తే కేసులునమోదు చేస్తామన్నారు.

గ్రామాల్లో టపాకాయలు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఘర్షణలు జరిగితే వెంటనే డయల్ 100కిగాని, పోలీస్ స్టేషన్ 8712685228 సమాచారం అందించాలని కోరారు.

పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అకాల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. నిన్నకురిసిన భారీవర్షాలకు మండలంలోని గోపాల్‌పూర్‌లో వర్షంతో పాలు పోసే దశలో ఉన్న వరి పంట నేలవాలింది. కొన్నిరోజుల్లో చేతికి వచ్చేదశలో భారీవర్షానికి పంట నష్టపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడి చేతికి వచ్చే పరిస్థితి లేకపోకుండా పోయిందని సీపీఐ నాయకులు, రైతులు ఎల్తూరి రాజేష్, మేకల రాజు, రమేష్, మురళీ అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. గోపాల్‌పూర్‌తో పాటు ఇతర గ్రామాల్లో, మండలాల్లో భారీ వర్షాలకు వరి పంట రైతాంగం నష్టపోయిన అదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే పెట్టుబడులు పెట్టి అప్పులపాలయ్యే పరిస్థితి ఏర్పడిందని, వెంటనే అధికారులు సందర్శించి ప్రభుత్వానికి నివేదికలుపంపి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారాన్ని అందించాలని బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రెలక్ష్మణ్, నిమ్మల మనోహర్, రాజమౌళి, తదిత ర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలికల దినోత్సవం వేడుకలు శుక్రవారం శాయంపేట సుజిత్‌నగర్‌లోని బస్తిపడి సంచార జాతి కుటుం బాల సమూహాలతో బాలికాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేటిబచావో బేటిపడావో నినాదంతో బాలిక చైతన్యం, బాలికలు పాఠశాలల్లో డ్రాప్‌అవుట్‌కాకుండావారి విద్యా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగేలా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అనూష కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు పోషక ఆహారం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఈ సంచార జాతి కుటుంబాల్లో ఎక్కువశాతం పిల్లలు మధ్యలో బడి మానేయటాన్నికి సంబంధించిన కారణాలు తెలుసుకున్నారు. బాల్యవివాహాలు అధికంగా సంచారజాతి కుటుంబాల్లో జరుగుతున్నాయన్నారు. ఏడు, ఎనిమిది తరగతుల్లోనే వారికి వివాహం చేయడం తదితర చట్ట వ్యతిరేకమైనటువంటి పద్ధతులతో పిల్లల భవిష్యత్తుకి ఆటంకం కలుగుతున్నట్టుగా గుర్తించామన్నారు. బడి మానేసిన వారికి ఓపెన్‌స్కూల్‌లో చేర్పించడానికి జాగ్రత్తలు తీసుకున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, శైలజరెడ్డి తెలియజేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ సంచార జాతి కుటుంబాలకు పట్ల ప్రభుత్వం, సామాజికవేత్తలు కూడా పట్టించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ అంతర్జాతీయబాలిక దినోత్సవ కార్యక్రమం ఈ సంచారజాతి కుటుంబాల మధ్య జరుపుకోవడం అభినందనీయం తెలియజేశారు.

తహసిల్దార్ కార్యాలయం ముస్తాబు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఇటీవల పదోన్నతిపై వచ్చిన తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ ప్రత్యేక చొరవతో తీసుకుని రంగులు వేయించి ముస్తాబు చేయించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసిల్దార్‌లు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నట్టు దర్శనమిచ్చేది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సత్యనారాయణ కార్యాలయ ప్రాంగణంలోని చెట్లనుతొలగించి శుభ్రం చేయించడమే కాక, కార్యాలయానికి రంగులు వేయించి సుందరీకరణ చేయడంతో కార్యాలయంకొత్త సొగసులతో దర్శనమిస్తుంది. ప్రాంగణంలో కూడా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విధులు చేశామా, ముగించి వెళ్ళామా అనే చందంగా కాకుండా తహసిల్దార్ నూతన ఒరవడి సృష్టిస్తూ ముస్తాబు చేయడంతో ప్రజలు అభినందిస్తున్నారు.

రావణ వద్ధకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట బీసీకాలనీ సమీపంలోని మైదానంలో రావణ వధకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాంగ్రెస్ యూత్ మండలనాయకులు సాదు నాగరాజు తెలిపారు. శాయంపేట దాతలు, యూత్ నాయకుల సహకారంతో రావణ వధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం జరిగే ఉత్సవాల్లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాగరాజు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి
శనివారం అక్టోబర్ 12, 2024


(ఫైల్)

కుక్కల దాడిలో 9మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుక రోజు వీధి కుక్కల దాడిలో గురువారం రాత్రి 9మంది తీవ్రంగా గాయపడ్డారు. మండల కేంద్రానికి చెందిన దామ నాగరాజు, కిషోర్, రావుల అనిల్, మాదాసు అర్జున్, వడ్డేపల్లి సూర్యతేజ, గోగిరి అనిల్‌తోపాటు మరో ముగ్గురిని వీధి కుక్కలు ఒక్కసారిగా దాడిచేయడంతో వారి కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. నలుగురికి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడ్డ వారిని 108 వాహనంలో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.





బతుకమ్మలకు బహుమతులు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలం కేంద్రంలో నిన్న జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలలో భారీగా బతుకమ్మలు పేర్చుకొని వచ్చిన వారికి ఉత్తమ బహుమతులు అందజేశారు. ఆడపడుచులకు ప్రత్యేకంగా నిలిచిన సద్దుల బతుకమ్మ పర్వదినాన మహిళలు బతుకమ్మ పేర్చే విధానాన్ని గుర్తు చేస్తూ మాజీ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆది సునీతరఘు, బెస్ట్ పర్మామెన్స్ కేటగిరీలలో డాక్టర్ రమేష్, మచ్చ శ్రీకాంత్, యువసేన కలిసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కాగా నేడు విజయదశమికి అట్టహాస వేడుకలకు సిద్ధమవుతున్నారు.

కేటీకే ఓసీపీ బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికుల సంబరాలు

దసరా పండగకు బోనస్ ఇచ్చినందుకు పాలాభిషేకం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి గ్రామంలో ఉన్న కేటీకే ఓసీ త్రీ బ్లాస్టింగ్ కాంట్రాక్టు కార్మికులకు దసరా పండగ బోనస్‌గా రూ.5వేలు ఇచ్చినందుకు కాంట్రాక్టు బ్లాస్టింగ్ కార్మికులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంట్రాక్టు కార్మికుల్లో బ్లాస్టింగ్ కార్మికులకు రోజుకు రూ.526 వేతనం చెల్లించడం బాధాకరమని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచే దిశగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.



ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదివాసీ ప్రజలకు చేయూతనిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామపంచాయతీ పరిధి ముసలమ్మపేట, సరళమ్మ గుంపు, ఆదివాసీ ప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. రహదారులు లేని నీలంతోగు అడవిలో 6 కిలోమీటర్ల దూరంలో ఉంటున్న సదరు ఆదివాసీల పరిస్థితి తెలుసుకొని దుస్తులు పంపిణీ చేశారు. గ్రామంలోని కొందరి సహకారంతో ట్రాక్టర్ ట్రాలీలో దుస్తుల బ్యాగ్స్‌తో ట్రాక్టర్‌లో ప్రయాణించి వాళ్ల గూడెంకు చేరుకొని దుస్తులు అందజేశారు. కాగా తమ గ్రామానికి విద్యుత్, రోడ్డు, హాస్పిటల్ సౌకర్యం లేదని, పిల్లలు చదువుకోడానికి కూడా స్కూల్ లేదని విన్నవించారు. వెంటనే స్పందించిన అయిలి మారుతీ త్వరలోనే సోలార్ విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేస్తానని, ప్రతి గుడిసెకు సోలార్ బల్బులు పెట్టిస్తానని భరోసా ఇచ్చారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు పోచన్న, ప్రధాన కార్యదర్శి వల్ల శ్రావణ్, రేగొండ మండల ఇన్‌చార్జి ఆకుల ప్రతాప్, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, నేన్నాల రాకేష్, ఉదారి సదానందం తదితరులు పాల్గొన్నారు.



పెద్దతూండ్ల ఆలయంలో పూజలు

హాజరైన మొగిలి రేకులు సీరియల్ ఫేమ్ సాగర్ దంపతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో పెద్దతూండ్ల గ్రామంలోని హనుమత్ సహిత శ్రీ మద్రాజ రాజేశ్వరి పంచాయతన ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతోపాటు హోమాలు ఘనంగా నిర్వహించారు. మొగిలి రేకులు సీరియల్ ఫేమ్ సాగర్ దంపతులు, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు దంపతులతోపాటు పలువురు హాజరై పూజలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కౌసల్య మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మృతుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొబ్బిలి ముత్తిలింగం సతీమణి, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకురాలు కౌసల్య అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఆమె మృతి పట్ల రాష్ట్ర ఐటీ,పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపా ద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, తాజా మాజీ ఎం పీపీ చింతలపల్లి మలహర్‌రావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు బొబ్బిలి రాజు గౌడ్, సాగర్‌రెడ్డి, సత్యం, మాజీ సర్పంచ్ దన్నపునేని అశోక్‌రావు, సురేష్ రా వు, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కేశారపు చంద్రయ్య, బండి స్వామి, పుప్పాల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజయదశమి, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, సంతోషం సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. 9 రోజుల పాటు ఆడబిడ్డలు వివిధ రకాల పూలను బతుకమ్మలుగా పేర్చి ఆట, పాటలు, కోలాటాలతో సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తూ ఎంతో వైభవంగా జరుపుకున్నారని అన్నారు. పువ్వులతో, ప్రకృతితో... ప్రకృతి స్వరూపిణి ప్రాణాధారానికి మూలమైన నీటికి సంబంధం కలిగిన పంచభూతాత్మక పండుగ అన్నారు. సబ్బండవర్గాలు ప్రకృతితో మమేకమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. అభివృద్ధిలో మన జిల్లా అగ్రగామిగా నిలవాని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.

అందుబాటులోకి కార్పొరేట్ విద్య





- భూపాలపల్లి అభివృద్ధికి కృషి
- వరంగల్ ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి అభివద్ధికి కృషి చేస్తానని, అత్యాధునిక వసతులతో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో విద్యార్థుల కు కార్పొరేట్ విద్య అందుబాటులోకి రానున్నట్లు వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య హాజరై మాట్లాడారు.

మేనిఫెస్టోలో ఇవ్వని అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేయ లేదని విమర్శించారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరంలోపే 10వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడం సంతోషమని తెలిపారు. మొదటి దశలో 28 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో జాతీయ రహదారులు నిర్మాణానికి కేంద్ర జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి నాలుగు వరుసలు రోడ్డు నిర్మణానికి రూ.660కోట్లు మంజూరుకు ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. త్వరలోనే పలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రవాణా శాఖ మంత్రితో నియోజకవర్గంలో జాతీయ రహదారులు ఏర్పాటు క షి చేస్తానని అన్నారు. ఈ నియోజక పరిధిలో సింగరేణి విద్యుత్ కేంద్రం ఉన్న ప్రాంతమని వెంకటేశ్వర స్వామి, పాండవుల గుట్ట ఘనపురం చెరువు అభివృద్ధికి నిధులు మంజూరుకు కషి చేస్తానని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవంబర్‌లో జరుగనున్న పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. 5 వేల పుస్తకాలతో లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 2568మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులు ఉంటారని, 21మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఆర్అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సహకార సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో.. : ఎమ్మెల్యే



అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మొదటి విడతగా 28 నియోజక వర్గాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ.176 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారని, 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తెలిపారు. పదేండ్లుగా హనుమకొండలో ఉన్న సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలకు రూ.8 లక్షలు అద్దె చెల్లిస్తున్నామని, ఇలా గాంధీనగర్, లింగాల వంటి గురుకుల పాఠశాలలు ఇతర ప్రదేశాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. అందుకే సమీకృత విద్యాలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తాను ఎన్నికైన తర్వాత ఈ గడ్డపై ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. గతంలో అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వం నుండి తెప్పించి ఇండస్ట్రియల్ పార్కు, ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి ఇక్కడే 10ఎకరాలు కేటాయించనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారికి ప్రక్కన ట్రామా కేర్ యూనిట్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని రూ.7లక్షల కోట్లు అప్పులపాలు చేస్తే వడ్డీలు చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తున్నామని తెలిపారు. 20 ఎకరాల్లో జిల్లా కేంద్రంలో గ్రెయిన్ వ్యవసాయ మార్కెట్ నిర్మించనున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్‌కు సింగరెడ్డి సంస్థ నుండి 20 రకాల అం శాల్లో అంశాల్లో నైపుణ్యత అందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 200 ఎకరాల్లో యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కోటగుళ్ళు, నాబాక వెంకటేశ్వర స్వామి, కొడవటంచ లక్ష్మినరసింహస్వామి, పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మైలారం గుహలతోపాటు ఈ 5 ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు తన నియోజకవర్గానికి రూ.10 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి కోటగుళ్ళకు రూ.50కోట్లు అమృత పథకం ద్వారా మంజూరుకు కృషి చేసి టూరిజం హబ్‌గా కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అమృత పథకంలో రూ.50కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేపించాలని ఎంపీని కోరారు. సింగరేణి ప్రాంతమైన మన ఏరి యాకు రైళ్లు రావాల్సిన అవసరం ఉందని అన్ని సర్వేలు చే పించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. రూ.660కోట్లతో కోమటిరెడ్డి వెంకటరెడ్డితో రెండుసార్లు ఢిల్లీకి వెళ్లి భూపాలపల్లి నుండి గూడెపుపాడు వరకు నాలుగు వరుసల రహదారి తీసుకొచ్చినట్టు తెలిపారు. రానున్న నెల రోజుల్లో నిర్మాణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రూ.60కోట్లతో భూపాలపల్లి సెంటర్ నుంచి సిఆర్‌నగర్ నుండి వయా గొర్లవీడు, గాంధీనగర్ మీదుగా రింగు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణానికి ఆరు కిలోమీటర్లు అడవి ఉందని అటవీ క్లియరె న్స్ తీసుకొచ్చి రహదారి నిర్మాణానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. బుగులోను వెంకటేశ్వరస్వామికి రూ.2కోట్లతో మెట్లు ఎక్కేందుకు, దిగేందుకు మంజూరు అయ్యాయన్నారు. గణపురం చెరువుకు పాండవుల గుట్టుకు గణపురం చెరువులో బోటు షికారు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కుంటామని అన్నారు. ములుగు నుండి కరీంనగర్ వరకు రెండు వరసల దహదరి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి అభివృద్ధికి రూ.12కోట్ల15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. 800 మెగా వాట్ల భూపాలపల్లిలో ఏర్పాటు చేయనన్నటు తెలిపారు. నియోజకవర్గానికి రూ.4వేలు ఇందిర మ్మ ఇండ్లు ఇవ్వబోతున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ... ఈ స్కూళ్లలో 4వతరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్, బాస్కెట్బాల్, టెన్నిస్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

'ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర'పై అవగాహన

- కేటికే-5లో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి పై ఉద్యోగులకు సింగరేణి ప్రస్తుత పరిస్థితులపై అవగాహన కల్పించడం కోసం సింగరేణి వ్యాప్తంగా ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అనే అనే కార్యక్రమాన్ని చేపట్టారు. భూపాలపల్లి ఏరియాలో ఈ కార్యక్రమాన్ని కేటికే-5 లో శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమములో కంపనీ యొక్క స్థితిగతులను ఎల్ఇడి స్క్రీన్ పైన మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ సలహాలు, సూచనల ననుసరించి ఉద్యోగులకు సింగరేణి సంస్థ స్థితి గతులను వివరించి వారి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోని సంస్థ పురోభివ ద్ధికై చేయవలసిన భాద్యతలను గుర్తు చేయడమే ఈ కార్యక్రమము యొక్క ఉద్దేశం అని ఎంఎల్ఏ, ఏరియా జనరల్ మేనేజర్ హబీబ్ హుస్సేన్ అన్నారు. మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సభ్యుల వివరాల ప్రకారం సంస్థ ముందుకు సాగలంటే విధ్యావంతులైన ఉద్యోగులు, యంత్రాల పని గంటలు పెంచుకొని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని వారు కోరారు. అనంతరం ఉద్యోగులతో కలిసి సహపంక్తి బోజనము చేశారు. ఈ కార్యక్రమాలలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ మోటపలుకుల రమేష్, ఐఎన్టీయుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , ఇతర అధికారులు పాల్గొన్నారు .

ప్రాణాలు పోతున్నా...పట్టించుకోరా...?

- రోడ్డుకు మరమ్మతులు చేయించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-రేగొండ



ప్రజల ప్రాణాలు పోతున్నా, అనేకమంది ప్రమాదాలకు గురై కాలు, చేతులు విరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోరా అని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొగ్గల తిరుపతి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక తహసీ ల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసీల్దార్ రజాక్‌కు వినతిపత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేగొండ నుంచి పెద్దంపల్లి, బాగి ర్తిపేటకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు పనులు చేయించి, నూతన రోడ్డు నిర్మిం చాలని కోరారు. కొన్నేండ్ల కిందట నిర్మించిన రోడ్డుకు ఇప్పటివరకు మరమ్మ తులు చేయించకపోవడం సరికాదని అన్నారు. వల్ల రోడ్డుపై గుంతలు ఏర్పడి వర్షపు నీరు అందులో చేరి వాహనదారులు ప్రమాదాల భారీన పడుతున్నారని అన్నారు. రోజురోజుకు రోడ్డు విస్తీర్ణం తగ్గుతుందని, కొంతమంది రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో రోడ్డు మరింత ఇరుకుగా మారుతోందని, ఎదురుగా వచ్చే వాహనాలు, మనుషులు కనపడక ప్రమాదాలు జరిగి మరణించిన వారు లేకపోలేదన్నారు. అయినా అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రమాదాలు నెలకొంటున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి బాగిర్తిపేట రోడ్డుకు మరమతులు చేయించి, నూతన రోడ్డు నిర్మించాలని, రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, హద్దులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

యువతకు ఆదర్శంగా 'అజ్మీర బికాన్'

- రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన

గిరిజన అభ్యర్థి అజ్మీరా భికన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మండలంలోని దూదేకులపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా కౌసల్య దేవానాయక్ కుమారుడు అజ్మీరా భికన్ డీఎస్సీలో టీచర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలోసీఎం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అలాగే ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన హెచ్‌డబ్ల్యు ఓ(హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్) ఉద్యోడ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 123ర్యాంక్, రాష్ట్ర స్థాయి ఎస్టి కేటగిరిలో 2వ ర్యాంక్ సాధించి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి యూవతకు ఆదర్శంగా నిలిచాడు. దీంతో ఆయనను పలువురు అభినందించారు.



విజేతలకు చీరలు అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా యువ నేస్తం స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాట్రేవుల నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి రూ. 10 కొట్టు పట్టు చీర పట్టు లక్కీ డ్రా నిర్వహించారు. గొల్లవాడ తెలుగువాడ బతుకమ్మ లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి పట్టు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బట్టి తిరుపతియాదవ్ గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



చెడుపై విజయానికి చిహ్నం విజయదశమి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి పండుగను నిర్వహించుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజంలో చెడును పారదోలేందుకు పోలీస్ విభాగం నిరంతరం క షి చేస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులకు ఆయుధాలతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని తెలిపారు. పోలీసు వ్యవస్థలో ప్రతీ వ్యక్తి ఆయుధాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మనిషిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసే వాహనాలకు అంతే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అందుకే ఏటా విజయదశమి సందర్భంగా ఆయుధపూజ, వాహన పూజను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ఉండే పోలీసులు వృత్తిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, ఇన్‌స్పెక్టర్లు నరేష్ కుమార్, వసంత్ కుమార్, నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్ జిల్లా పరిధి ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో హోమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో శుక్రవారం ఉదయం 11:30గంటల నుండి 12:30 గంటల వరకు హెూమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి, వేద పండితులు, అర్చక స్వాములు బలిహరణ, పూర్ణాహుతి, మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. దేవస్థాన ప్రసాదశాల వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ అంగజాల రమేష్(45) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందినట్టు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు మహాదేవపూర్ నుంచి ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించారని, అతని మృతి పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, అతని మిత్రులు, బంధువులు సంతాపం వ్యక్తం చేశారు.

జిల్లా సాధన ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

- ఘనంగా జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా సాధన ఉద్యమంలో ఉద్యమకారులపై మోపిన కేసులను వెంటనే ఎత్తివేయాలని జనగామ జిల్లా సాధన ఉద్యమకారులు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం జనగామ జిల్లా కేం ఆర్టీసీ చౌరస్తాలో కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద జాతీయజెండా ఎగురవేసి ఘనంగా జిల్లా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. జనగామ జిల్లాస్ఫూర్తి స్థూపం నిర్మాణం ,జనగామ ఉద్యమ చరిత్ర పుస్తకం కోసం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా సాధన ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమకారులపై కేసులను ఏంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పటు కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు, నిర్బంధాలు ఎదుర్కుంటూ ఉద్యమం చేశారని అన్నారు. జిల్లా ఏర్పడితే జనగామ అభివద్ధి చెంది ఇక్కడి యువత భవిష్యత్తు బాగుపడుతుందని భావించామన్నారు. కానీ అది జరగడం లేదన్నారు. జిల్లా సాధిస్తే ఇక్కడి నాయకులు జనగామ అభివద్ధిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ అంటేనే పోరాటం, జనగామ అంటేనే ధిక్కారం అని ఇక్కడ మెడికల్‌కాలేజీ, నర్సింగ్ కాలేజీ కూడా జేఏసీ, ప్రజా పోరాటం ద్వారానే సాధించుకుందాం అన్నారు. ఇప్పటికైనా పాలకులు జనగామ జిల్లా అభివద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. లేకుంటే జిల్లా అభివద్ధి కోసం మరో ఉద్యమానికైనా వెనుకాడేది లేదని ఉద్యమకారులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, టీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, బూడిద గోపి, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, జరసం కవులు, కష్ణ, పెట్లోజు సోమేశ్వర చారి, కాంగ్రెస్ నాయకులు జక్కుల వేణుమాధవ్, టిడిపి నాయకులు బైరు బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాగల్లఉపేందర్,కిషోర్, జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, అబ్బాస్, మీసాల వెంకన్న, ఆసర్ల సుభాష్, ప్రభాకర్, యేతెందర్ స్వామి, బోట్ల సాయి, నోముల శ్రావణ్, జోగు ప్రకాష్, రంగు ప్రవీణ్, జయాల అరుణ్, సన్నీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంని కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నేతలు,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు, డైరెక్టర్ బుట్రెడ్డి శ్రీలతరాజారవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మండలానికి వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులు కల్పించినందకు కృతజ్ఞతతో కలిసి శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బిట్ల బాబు, నాగేందర్, నాగరాజు, గణపతి,ఉప్పల మధు , ఆంజనేయులు, బొయిని రాజు ,అనిల్, సంపత్, మూర్తి, ఉపేందర్ ,బాలరాజు, వెంకటేష్, అశోక్, రాములు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి



నవతెలంగాణ-జనగామ

ఒకటో తరగతి చదువుతున్న బాలుడు పై వీధి కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. జనగామ పట్టణం ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన మాదంశె ట్టి మహోన్నత్ (7) ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడు పై దాడి చేసి గాయపరిచాయి. చికిత్స నిమిత్తం బాలుని జనగామ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న కడియం

నవతెలంగాణ-జఫర్‌గడ్

దేవి నవరాత్రుల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జఫర్ గడ్ మండల కేంద్రంలోని దుర్గామాతను ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకొని పూజలు నిర్వహించారు. తొమ్మిదవరోజును మహా నవరాత్రి లేదా మహా నవమిగా పిలవబడుతుంది. విజయ దశమి ముందు రోజు అనగా తొమ్మిదవ రోజున అమ్మవారిని సర్వ శక్తి స్వరూపిణిగా భక్తులు కొలుస్తారు. ఇంతటి విశిష్టత 9వ రోజు కావడంతో కడియం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు.

బచ్చన్నపేట : మండలంలోని కేసిరెడ్డి పల్లి బస్ స్టాండ్ వద్ద ప్రతిష్టించిన దుర్గామాత ఆలయం వద్ద సామాజిక సేవకులు, బీఆర్ఎస్ నాయకులు ఇమ్మడి చైతన్య-జితేందర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు చండీశ్వర్,ఉదయ్‌రెడ్డి, లెనిన్ రెడ్డి, రాధ - సత్యనారా యణరెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ పదవి దక్కడం పట్ల హర్షం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని రంగరాయ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలుకుంట్ల లావణ్య శిరీష్‌రెడ్డికి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు తోట వెంకన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు తైద ఎలిషన్ తో కలిసి మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో మొట్టమొదటిగా వ్యవసాయ కమిటీచైర్మన్‌గా తమ గ్రామవాసికి స్థానం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రత్యేక ఎజెండాగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని అన్నారు. అపార అనుభవం కలిగి, అన్ని శాఖలపై పట్టుకలిగిన నాయకుడుగా కడియం శ్రీహరికి గొప్ప పేరుందని, గతంలో ఆయన మంత్రిగా ఉన్నపుడు ఈప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. మండలంలో తమ గ్రామం ఉన్నప్పటికీ నియోజకవర్గం జనగామ ఉండేదని చిట్టచివరి గ్రామంగా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.

ప్రస్తుతం ఎమ్మెల్యే కడియం నాయకత్వంలో పార్టీకి చేసిన సేవలను మరవకుండా గతం నుంచి పార్టీకి విధేయులుగా ఉన్న ప్రస్తుత మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డికి ప్రాధాన్యత ఇవ్వడం ఎమ్మెల్యే పాలన దక్షతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కుందారం-బాంజీపేట రోడ్డు

- భారీ వరదలకు కోతలు ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకునే నాథుడే కరువు

నవతెలంగాణ-లింగాలఘణపురం

ప్రమాదకరంగా మారిన కుందారం బాంజీపేట లింక్ రోడ్డు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ప్రజలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని రెండు మండలాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలం లోని కుందారం గ్రామ నుండి మూడునర్న కిలోమీటర్ల దూరంలో ఉన్న బాంజీపేట కు ఇటీవలే బిటి రోడ్డు వేశారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురై ప్రయాణికులు ప్రమాదం పొంచి ఉన్న ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రెండు మండలాలను కలిపే లింకు రోడ్డు కుందారం గ్రామ శివారులో రెడ్డి పురం మూల మలుపు వద్ద కోట్టుక పోయింది.

జనగామ జిల్లా కేంద్రంకు దగ్గరగా వుండే రోడ్డుకు ఇరువైపులా ముళ్ల కంప చెట్లతో మూసుకుని పోయింది. ప్రమాదాలు జరిగే ప్రమాదంపొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



రతన్ టాటా మృతి దేశానికి తీరనిలోటు



నవతెలంగాణ పాలకుర్తి

టాటాగ్రూపు సంస్థల చైర్మన్, పేద ప్రజల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, పద్మభూషణ్, పద్మవిభీషణ్ అవార్డు గ్రహీత రతన్ టాటా మృతి దేశానికి తీరనిలోటు అని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుండి గుడివాడ చౌరస్తా వరకు రతన్‌టాటా చిత్రపటంతో భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని పేద ప్రజల అభ్యున్నతికి, కార్మిక వర్గాల అభ్యున్నతికి చేయూతనందించిన రతన్‌టాటా మృతి బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. రతన్ టాటా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పేదల అభ్యున్నతి కోసం, దేశ భవిష్యత్తు కోసం ముందుకుసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ గంటా శ్యామ్, ఎంఈఓ పోతుగంటి నర్సయ్యతో పాటు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించిన కేసీఆర్

- పార్టీలో పాతవారికే సింహభాగం
- నియోజకవర్గ అభివృద్ధియే ఎజెండా
- రూ.125కోట్లతో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ కళాశాల
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు సర్వనాశనమయ్యాయని, దిక్కు..మొక్కులేక..విద్యావ్యవస్థపై పర్యవేక్షణలేక..సమాజాన్ని నాశనం చేయాలంటే విద్యావ్యవస్థను నాశనం చేయాలనే ధోరణితో గత సీఎం కేసీఆర్ వ్యవహరించి తెలంగాణా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నియోజక వర్గ కేంద్రంలో విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. గత ప్రభుత్వంలో తాను విద్యాశాఖ మంత్రిగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో అదనంగా గురుకులాలు కావాలని, గత సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరి చేసేదిశగా ప్రయత్నం చేశానని, దురదృష్టమేమిటంటే ఒక్కగురుకులానికి సొంత భవనం లేదని, కేటాయించబడిన ప్రాంతాల్లో కాకుండా వేరొకచోట నిర్వహించబడుతున్నాయన్నారు. అనేక సందర్భాల్లో కేసీఆర్ ఒక్కగంట సమయమిచ్చి, సమీక్షిస్తే పేదలకు అందుబాటులో ఉండే విధంగా చేద్దామని చెప్తే ఒక్కరోజు కూడా రాష్ట్ర విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉండాలో చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తాను స్వతహాగా నిర్ణయం తీసుకుందామనుకున్నప్పటికీ స్వతంత్రం లేదని, ఎవరేమి చెప్పిన కేసీఆర్ ఒప్పుకునేవాడే కాదన్నారు. కేసీఆర్ పాలనలో విశ్వవిద్యాలయాలు సర్వనాశనమయ్యాయని, దిక్కుమొక్కు లేక.. విద్యా వ్యవస్థపై పర్యవేక్షణ లేక... బాసర త్రిపుల్ ఐటీ సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ విఫలమయ్యారని దుయ్యబట్టారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని లేదని, ఒకవేళ అందిస్తే, తెలివిమంతులుగా మారి, ప్రశ్నించే వారవుతారని తిరుగుబాటు చేస్తారని, తెలియకుండానే విద్యా వ్యవస్థను నాశనం చేశాడని మండిపడ్డారు. సమాజాన్ని నాశనం చేయాలంటే విద్యా వ్యవస్థను నాశనం చేయాలని విధంగా.. పదేండ్ల తెలంగాణలో విద్యావ్యవస్థ నాశనమైపోయిం దని, దాంట్లో నాలుగేండ్లు తాను కూడా ఉన్నట్లుకానీ, పటిష్టత, అవగాహన, ఆలోచన ఉన్నప్పటికీ ఏమి చేయలేకపోయానని ఆవేదన వ్యక్తంచేశారు. రాబోవు కాలంలో రాష్ట్రమంతటా విడతలవారీగా ఈ పాఠశాలలు అందుబాటులోకి తెచ్చి, నాణ్యమైన విద్యను అందించే దిశగా చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య వైద్య వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ఎజెండాతో సాగుతుందన్నారు. విద్యతో పాటు, బడుగు బలహీనర్గాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతటి ప్రేముందో చెప్పటానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నోటిఫికేషన్‌తో పరీక్షలు నిర్వహించి, 11వేల నియామక పత్రాలు అందించిన చరిత్ర.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ఏం చేశారని విమర్శిస్తున్నారో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టించి, పేదవర్గాలకు నాణ్యమైన విద్యను దూరంచేసి, గురుకులాలు ఇచ్చి, కనీస వసతులు ఏర్పాటు చేయని గతపాలకుల విమర్శలు సరికాదన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మొదటి దశ 28నియోజక వర్గాల్లో మంజూరీకాగా, ఒక్కో పాఠశాలకు రూ.125కోట్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఒకేచోట 25వందల విద్యార్థులతో ఇంటర్‌నేషనల్ పాఠశాల బోధనకు మించి ఆధునాతన బోధన సౌకర్యాలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

గతంలో విద్యాశాఖ మంత్రిగా అనుభవం, విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారమని నమ్మేవ్యక్తిగా విద్యాశాఖలో విప్లవాత్మకమైన ఈమార్పును స్వాగతిస్తున్నామన్నారు. దాదాపు రూ. 5వేల కోట్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పేరిట ఖర్చు చేయడం సాహోసోపేతమైన నిర్ణయమని అన్నారు. హడావిడిగా కాకుండా వచ్చే నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయబోతున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ ఘనపురం, శివునిపల్లి చాగల్లు కలిపి మున్సిపాలిటీగా ఉత్తర్వులు రాబోతున్నట్లు చెప్పారు. విద్యాశాఖమంత్రిగా ఉండి, ఒక్క డిగ్రీ కళాశాల తేలేదన్న అపవాదు తనపై ఉండేదని వచ్చే విద్యాసంవత్సరంతో ప్రారంభం కానునున్నట్లు తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా, అవినీతికి ఆస్కారం లేకుండా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తానని ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి కార్యక్రమాల వెంటపడుతున్నానని మోసం చేయనని అన్నారు. మునిసిపాలిటీ, డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజనల్ కార్యాలయ కాంప్లెక్స్, వందపడకల ఆసుపత్రివస్తున్నదని, కాగితంచూయించి అయిపోయిందనేదికాకుండా, నవంబరు 20లోపు, మంజూరి, టెండర్లు పూర్తిచేసి, సీఎం రేవంత్ రెడ్డితో శంకుస్థాపన, పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతీ మండలంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు స్పష్టమైన ఎజెండా తనకున్నదని, ప్రతీ ప్రజాయోగ్యమైన పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ నూతన పాలక మండలి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డిని, కమిటీ సభ్యులను పరిచయం చేస్తూ, అభినందనలు తెలిపారు.

నామినేటెడ్ పదవులు, పార్టీ పనులల్లో , కాంగ్రెస్ పార్టీలో మొదటినుంచి ఉన్నవారికి ముందు ప్రాధాన్యత ఉంటుందని మాటిచ్చానని, తనతో కాంగ్రెస్ పార్టీలో వచ్చిన వారికి బ్రతిమిలాడి ఒప్పించుకున్నానని, పారదర్శకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలో కూడా సింహభాగం మొదటినుంచి పార్టీలో పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించానని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు, ఇండ్ల మంజూరి, అభివృద్ధి పనులల్లో, ఇతర నామినేటెడ్ పదవులు, పనులల్లో సమతుల్యత పాటిస్తూ పాత, కొత్త తేడా లేకుండా, శ్రేణులను కలుపుకొనిపోతామని తెలిపారు. అనవసరమైన గ్రూపు తగాదాలకు తావివ్వకుండా పార్టీ శ్రేణులు ఏకతాటిపై నియోజకవర్గాన్ని అభివద్ధి చేసుకుని విధంగా సహకరించాలని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏం పని చేశానో ..ప్రజలు చెప్పుకునే విధంగా, తన ఎజెండా అభివృద్ధి తప్పా ..చిన్నచిన్న విషయాలు, చిల్లర రాజకీయాలు, సోషల్ మీడియాను అసలు పట్టించుకోనని అన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బెలిదే వెంకన్న, సీహెచ్.నరేందర్‌రెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ రావు, జగదీష్‌రెడ్డి, మారుజోడు రాంబాబు, బొల్లం అజయ్, గుజ్జరి రాజు, తోట వెంకన్న, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, గొరిగే రవి, వెంక టేశ్వర్‌రెడ్డి, మంచాల ఎల్లయ్య, నర్సింహరెడ్డి, లింగారెడ్డి, సింగపురం వెంకట య్య, బూర్ల శంకర్, పోశాల క్రిష్ణ, జ్యోతిరెడ్డి, సరిత తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం రోడ్డెక్కిన ఎంసీహెచ్ ఆసుపత్రి కార్మికులు



నవతెలంగాణ-జనగామ

వేతనాలు అందక మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చెందుతున్నారు. అరెకాడితే కానీ డొక్కాడని శానిటేషన్ కార్మికులతో పాటు పేషెంట్ కేర్, వాచ్‌మెన్, సెక్యూరిటీగార్డ్స్, వాటర్ మెయిన్స్ గత ఆరునెలలుగా వేతనాలు అన్నగా ఆందోళన చెందుతున్నారు. జనగామ పట్టణ సమీపంలోని ఎంసీహెచ్ ప్రసూతిఆసుపత్రి జనగామలో 80 మందికి పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. ఆసుపత్రిలో ఈ సిబ్బంది లేనిది ఏది కదలదు. పేషెంట్లతో పాటు డాక్టర్లు సిస్టర్లకు కూడా ఈ కాంట్రాక్టు కార్మికుల సేవలు ఎంతో అవసరం. అలాంటి వారికి గత కొన్ని నెలలుగా వేదనలు రాకపోవడంతో పూట గడవని పరిస్థితి ఏర్పడింది.

రోడ్డెక్కి ఆందోళన చేసిన కార్మికులు...

స్థానిక మాతశిశు ప్రసూతి ఆస్పత్రిలో శానిటేషన్, వాటర్, మెయిన్స్,సెక్యూరిటీ గార్డ్ పేషం కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆస్పత్రి ముందు రోడ్డు పైన బైఠాయించి ఆందోళనకు దిగారు. సుమారు రెండు గంటలు రోడ్డుపై బైఠాయించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు అనిత, రేష్మ, మనీ మాట్లాడుతూ గత ఆరునెలలుగా వేతనాలు అందకపోవడంతో అప్పులుతెచ్చి కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. గత ఏడేళ్లుగా ఇదే ఆసుపత్రిలో పనిచేస్తున్నామని ఎప్పుడు ఈ పరిస్థితి దాపురించలేదన్నారు. కాంట్రాక్టర్ ఎప్పుడూ తమ వద్దకు రారని, తమకు వేతనాలు ఎవరుచెల్లించాలో, ఎవరిని అడగాలో తెలియని అయోమయంలో ఉన్నామన్నా రు. తమపై సూపర్వైజర్‌లను వేతనాలు అడగగా తమకు కూడా రాలేదని , రేపు వస్తాయి, ఎల్లుండి వస్తాయని దాటివేత ధోరణితో మాట్లాడుతున్నారన్నారు. కనీసం బతుకమ్మ దసరా పండుగకు కడుపునిండా అన్నంతినే పరిస్థితి లేదన్నారు. డబ్బులు లేక పిల్లలకు కొత్త బట్టలు తీసుకోలేక, పండుగను సుఖంగా జరుపుకునే పరిస్థితి లేదన్నారు. అప్పుల బాధతో ఇబ్బంది పడడమే కాకుండా రోజురోజుపూట గడవడం ఇబ్బందిగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు వెంటనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విజయానికి ప్రతీక విజయదశమి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ:శాంతులు, సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను ఒక్కోచోట ఒక్కో విధంగా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. దసరారోజున పాలపిట్టను దర్శించి, జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకును బంగారంలా పరస్పరం పంచుకొంటూ, పెద్దలఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం గొప్ప సంప్రదాయమని చెప్పారు.

ఆశించిన పదవి దక్కలేదని నేత మనస్థాపం

- డైరెక్టర్ పదవి వద్దంటూ మార్కెట్ కార్యదర్శికి లేఖ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నూతన పాలకమండలి ఈనెల 9న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిం ది. ఈ నేపథ్యంలో శుక్రవారం నియో జకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలకవర్గాన్ని పరిచయం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈనెల 14న నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రకటించారు. కాగా స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కాసాని బొందయ్య మార్కెట్ చైర్మన్‌పదవిని ఆశించగా రిజర్వేషన్ మార్పుతో సాధ్యపడలేదు. కాగా డైరెక్టర్‌గా అవకాశం వచ్చినప్పటికీ పరిచయ సమావేశానికి హాజరు కాకపోవడం, తీరాసాయంకాల సమయంలో తన మార్కెట్ డైరెక్టర్ పదవిని నిరాకరిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శికి నిరాకరణ పత్రాన్ని బొందయ్య అందజేశారు. ఇటీవల రిజర్వేషన్లు మారడం, తాను మార్కెట్ చైర్మన్ పదవికి ఆశించి, రిజర్వేషన్ మార్పుతో భంగపడటంతోనే ఈనిర్ణయం తీసుకున్నారని సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ విషయమై బొందయ్య వివరణ కోసం చరవాణిలో అందుబాటులోకి రాలేదు. కార్యదర్శి వివరణ కోరగా ఉన్నతాధికారులకు తెలిపినట్లు పేర్కొన్నారు.

దుర్గామాత సన్నిధిలో అన్నదానం



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోని గుడివాడ దుర్గామాత మండపం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిదురాల మహేందర్, గౌరవ అధ్యక్షులు మారం శ్రీనివాస్, చైర్మన్ గంగు రఘు శర్మ చేతుల మీదుగా ప్రారం భించారు, అన్నదాన కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చిచండీఅమ్మ వారికి పూజలు నిర్వహించి, ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొమ్మిశెట్టి ఎల్లేష్, రేపాల అశోక్, కామారపు సునీల్, చారగొండ్ల శివ తదితరులు పాల్గొన్నారు,

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రానికిచెందిన గాదెపాక సోమయ్య అనారోగ్యంతో మరణించగా శుక్రవారం టిపిసిసి మాజీ సభ్యులు గంగు కృష్ణమూర్తిశర్మతో పాటు కాంగ్రెస్ శ్రేణులు మృతుడి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పన్నీర్ వెంకన్న, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి మాజీ అధ్యక్షులు వర్రె వెంకన్న, ఎడవెల్లి సోమమల్లయ్య, గాదెపాక ఎల్లయ్య, గాదెపాక శ్రీధర్, గాయల ఎల్లయ్య, ఏడవెల్లి (పాస్టర్) కుమార్, ఎండి.రెహమాన్, ఎడవెల్లి భాస్కర్, ఎడవెల్లి అజయ్ పాల్గొన్నారు.

సబ్బండ కులాలకు వేదిక దసరా

- ప్రజలకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దసరా శుభాకాంక్షలు



నవతెలంగాణ-పాలకుర్తి

సబండ కులాలకు వేదికగా దసరా పండుగను జరుపుకుంటారని అభివర్ణిం చవచ్చు. సమిష్టి గ్రామీణ జీవన విధానానికి ఓ రూపమని చెప్పవచ్చు.తెలంగాణలో దసరా పండుగ చేయడంలో వందలఏళ్ల చరిత్ర ఉందంటే అతిశయోక్తి లేదు. దసరా పండుగ రోజుసబ్బండ వర్ణాల ప్రజలంతా కలిసి బొడ్రాయి వద్దకు చేరుకోవడం ఆనవాయితీగావస్తుంది. అనంతరం గ్రామాధికారి పరిపాలనతో కూడుకున్న వస్త్రాలను వెంటపెట్టుకొని డప్పుచప్పులతో బొడ్రాయి వద్దకు చేరుకుని పూజిస్తారు. మత్స్యకారులు సీతాఫలం కర్రలతో పందిరి వేసి, పందిరిపై మట్టితో చేసిన శీతల, బేతల ప్రతిమలను ఏర్పాటు చేసి పూజ చేస్తారు. అక్కడే గడి మైసమ్మకు భోనం తయారు చేసి బోనంతోనే అన్నంలోపడిగా పెడతారు. దసరా వద్ద చొప్ప కట్ట పైన (ఆనగపు) సొరకాయకాయ పెట్టి బొడ్రాయికి బలి ఇస్తారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలంతా కంకణాలు కట్టుకొని డప్పు చప్పులతో ఊరేగింపుగా జమ్మి చెట్టు వద్దకు వెళ్లి జమ్మి చెట్టు కింద కోరికలు తీరేలా మనసులోని మాటలను రాస్తారు. ఒకరికొకరు జమ్మి ఆకును ఇచ్చిపుచ్చుకొని అలైబలై తీసుకుంటారు. పెద్దలకు జమ్మిని ఇచ్చి ఆశీర్వచనాలు తీసుకుంటారు.

కంకణాలు కట్టుకోవడంలో ప్రత్యేకత ....

దసరా పండుగ రోజున కంకణాలు కట్టుకోవడం అనేది ఆనవాయితీ. విజయాలు చేకూరేలా కంకణం దోహదపడుతుందని ప్రజల భావన. మత్స్యకారులు దసరా పండుగ జరుపుకునే బొడ్రాయి వద్దని కంకణాలను తయారుచేసి గ్రామ పెద్దలకు కుల పెద్దలకు అందజేస్తారు.

పాలపిట్టకు ఓ ప్రత్యేకత ......

దసరా పండుగ రోజున పాలపిట్టను, కర్రె పెట్టను గుర్రత్మంతుడిగా భావించి చూడటం ఆనవాయితీగా వస్తుంది. దసరా రోజు పాలపిట్టను చూసి పండుగ చేసుకోవడం పరిపాటి. పాలపిట్టను చూసేందుకు ప్రజలు గ్రామాల చివరివరకు వెళ్ళుతారు. పాలపిట్ట ప్రాశస్త్యాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పక్షిగా ప్రకటించడంతో దసరా పండుగకు మరో ప్రత్యేకత సంతరించుకుంది.



ఆయుధ పూజ ....

దసరా పండుగ రోజు జరుపుకునే ఆయుధ పూజ మరో విశేషం. విజయదశమిని పురస్కరించుకొని దసరా పండుగ సందర్భంగా ఆయుధపూజ, యంత్ర పూజ, వాహనాలను పూజించడం ద్వారా భయాలు, కష్టాలు తొలుగుతాయని ప్రజలు భావిస్తారు. దసరా పండుగ సందర్భంగా కార్మికులకు, గుమస్తాలకు, పాలేరులకు యజమానులు కొత్త దుస్తులు అందించి గౌరవిస్తారు. సబ్బండ కులాల వేదికగా గుర్తింపు పొందిన దసరా పండుగకు వందల ఏళ్ల చరిత్ర ఉన్నప్పటికీ దసరా పండుగను కొన్ని గ్రామాల్లో సాయంకాలం, మరికొన్ని గ్రామాల్లో మధ్యాహ్నవేళలో జరుపుకుంటారు.

ప్రజలకు దసరా శుభాకాంక్షలు : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

విజయదశమిని పురస్కరించుకొని ప్రజలు దసరా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునే పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరికీ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో దసరా వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆర్థిక అభివద్ధిని సాధించాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకుండా రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పే విధంగా ప్రజలు సహకరించుకోవాలని, ఐక్యతను చాటుకోవాలని సూచించారు.

దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై సాయి ప్రసన్నకుమార్

ప్రశాంతమైన వాతావరణంలోమండల ప్రజలు దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి. మద్యం మత్తులో వేడుకలకు అంతరాయం కలిగే వి ధంగా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల ప్రజలు సహక రించుకోవాలని సూచించారు. రాజకీయాలకతీతంగా ఐక్యమత్యాన్ని చాటుకోవాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శనివారం అక్టోబర్ 12, 2024 www.navatelangana.com



హై లెవల్ బ్రిడ్జి నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-గార్ల:

మండల పరిధిలోని రాంపురం పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్అండ్‌బీ శాఖ నుండి నిధులు మంజూరు చేయాలని సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలకు హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్‌లు శుక్రవారం వినతి పత్రాలను అందించారు. సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారులు త్వరలో పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి యజోషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

టీపీసీసీ చీఫ్ ముఖేష్ గౌడ్‌ని కలిసిన సతీష్ గౌడ్



నవతెలంగాణ-గూడూరు

విజయదశమిని పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ ముఖేష్ గౌడ్‌ను మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్ గౌడ్ కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించారు. విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సతీష్‌గౌడ్‌కు సూచించారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి..

తహసీల్దార్ డి.సైదులు



నవతెలంగాణ-మరిపెడ

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని మరిపెడ తహసీల్దార్ డి.సైదులు తెలిపారు. మరిపెడ మండలం లోని అబ్బాయపాలెం రెవెన్యూ గ్రామపంచాయతీలోని 335 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను విచారణ చేసే ప్రక్రియను మరిపెడ మండల తహసీల్దార్ దొడ్డారపు సైదులు, మండల పంచాయతీ అధికారి దారావత్ సోమ్లానాయక్ లు పరిశీలించారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను విచారణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తు చేసిన దరఖాస్తు దారులందరికి సమాచారం అందించి, సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించి స్థలాలపై విచారణ చేయవలసిందిగా గ్రామా పంచాయతీ కార్యదర్శి, గిర్దావర్, ఇరిగేషన్ ఏఈ లను ఆదేశించడం జరిగిందన్నారు. అబ్బాయిపాలెం గ్రామంలో దరఖాస్తు దారులు ఎక్కువగా ఉన్నందున అదనంగా అజ్మీర తండా గ్రామ కార్యదర్శి అశోక్ , అమనాయక్ తండా గ్రామ కార్యదర్శి అజయ్‌లను, ఆపరేటర్ ఉమేష్‌లను ఈ పని నిమిత్తం కేటాయించినట్లు మండల పంచాయతీ అధికారి ధరావత్ సోమ్లానాయక్ తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ అలువాల యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబారెడ్డి తో పాటు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్, శివయ్య నరోత్తంరెడ్డి, రవి, సురేష్, నాగార్జున, రాజేష్, విజయ్, భారతి బాయి, నిర్మల, ఉమ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ యూత్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో ఛత్రపతి శివాజీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా మానపల్లి ఉమేష్, ఉపాధ్యక్షులుగా ఊరుకొండ మహేష్, ప్రధానకార్యదర్శిగా దిండిగల సాయిబాబు, కోశాధికారిగా దండే ఉమేష్, ముఖ్య సలహాదారులుగా దండ భద్ర, అలవాల రమేష్, గుండా దశరథ, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ లింగమూర్తి, మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గండి వీరభద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ఆయన బహుమతులు పంపిణీ చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఆయనన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, బుచ్చిబాబు, శివయ్య, నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఊరుగొండ మనోజ్, సందీప్, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



రజతోత్సవ వేడుకలకు భక్తులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొనాలి

శ్రీరామ భజన మండలి, మహిళా విభాగం సభ్యులు..

నవతెలంగాణ-డెస్క్

రంగశాయిపేట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో 25 సంవత్సరాల క్రితం శ్రీదేవి శరన్నవరాత్రులను ప్రారంభించి, ఈ ప్రాంతంలో అమ్మవారి ఆరాధనకు నాంది పలకడం అనడంలో శ్రీరామ భజన మండలి, మహిళా విభాగం అతిశయోక్తి లేదు. అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమనిష్ఠలతో, శాస్త్రానుసారం శ్రీ దుర్గామాతా నవరాత్రులను నిర్వహించడం వల్ల సుదూర ప్రాంతాల భక్తులు కూడా ఉత్సవాలలో భాగస్వాములవుతున్నారు. గ్రామ ప్రజలందరి శ్రేయస్సు కోసం నిర్వహింపబడుతున్న ఈనవరాత్రులు ఈ సంవత్సరం రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభవేళ విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని 12, 13 తేదీల్లో (శని, ఆదివారాలు) నిర్వహించే పూజాధి కార్యక్రమాలకు, ఉత్సవాలకు గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరంకు వినతి..



నవతెలంగాణ-బయ్యారం:

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని కాచినపల్లి గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాచనపల్లి గ్రామపంచాయతీకి పోస్ట్ ఆఫీస్ లేదని, పింఛన్లు తీసుకోవాలంటే 20 కిలోమీటర్లు వెళ్లి రోజంతా అక్కడే ఉండి పింఛన్లు తీసుకోవడంతో నానా అవస్థలు పడుతూ పింఛన్లు తీసుకుంటున్నారన్నారు. వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు పింఛన్లు తీసుకోవాలంటే పెద్ద సమస్యగా మారిందని, వర్షాకాలం వచ్చినప్పుడు వారి గ్రామ పంచాయతీ నుంచి వెళ్ళే సమయంలో వాగులు పొంగి పొర్లడంతో దారులతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. పోస్ట్ ఆఫీస్ మంజూరు చేయించాలని కోరినట్లు తెలిపారు. అదే విధంగా సబ్ సెంటర్ ఆరోగ్య కేంద్రం కాచినపల్లి గ్రామ పంచాయతీకి లేదని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని, గ్రామ పంచాయతీకి సబ్ సెంటర్ ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తిని రామ్మూర్తి, పర్శిక రాజు, గ్రామాల పెద్దలు అల్లెం సాంబశివరావు, తాటి లక్ష్మీనారాయణ, సురబాక సంతోష్, యూసుఫ్, తాటి ప్రసాద్, చింత ప్రవీణ్, సురభాక రాజ్‌కుమార్, బచ్చల కిరణ్, కోడెం రాజేష్, పులసం సంతోష్, తాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల కేటాయింపులో ఉపాధ్యాయ ఖాళీలను పారదర్శకంగా చూపాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్

డీఎస్సీ-2024 ద్వారా ఎంపిక కాబడిన నూతన ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపులో ఖాళీలను పారదర్శకంగా చూపించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జ్ డిఈఓ, ఏసిజిఇ మందుల శ్రీరాములుకు మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ యూడైస్ ప్లస్ లో ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అత్యవసరం, ప్రాధాన్యత ఉన్న ఖాళీలను చూపించాలని, ఎటువంటి అవకతవకలు జరుగకుండా, అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా ఖాళీలను చూపించాలని, ప్రాథమిక పాఠశాలల్లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా, ఉన్నత పాఠశాలల్లో కనీసం ఒక సబ్జెక్ట్ టీచర్ ఉండే విధంగా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోస్టులు చూపించాలని, జూలై నెలలో బదిలీ అయి రిలీవ్ కాని వారిని ముందుగా రిలీవ్ చేయాలని, వారి స్థానాలు ఖాళీలుగా చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.హరినాయక్, మహబూబాబాద్, కురవి మండల ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, కె.రాజశేఖర్, సంజీవ, ఉపాధ్యాయులు బి.బాబు, ప్రసాద్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్:



తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాంనాథ్‌కేకన్ తెలిపారు. మహబూ బాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ మాట్లా డుతూ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే, పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని, ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగా పాల్గొనాలన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10X8సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్‌వోకు అందజే యాలన్నారు. ఈపోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసులు స్పం దన. ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతి ష్టలను సైబర్ నేరాలు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20 వ తారీఖు లోపు మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పీఆర్‌వో సెక్షన్ నందు ఇవ్వాల్సి ఉంటుందని, మరిన్ని వివరాల కోసం 7702513469 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు.సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పిలుపునిచ్చారు.

దొడ్డి కొమురయ్య ఆశయాల కోసం కృషి చేయాలి

విగ్రహ ప్రతిష్ట.. భూమి పూజ..

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలో స్థానిక కురుమ సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేయడం కోసం ప్రతిష్టా భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా కురుమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చీర అశోక్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1928 సంవత్సరంలో పుట్టి చిన్నప్పుడే వామపక్ష భావాలకు ఆకర్షితులై ఆనాటి నైజాం రజాకారు దొరలు, దేశ్‌ముఖ్‌లు, గుండాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి వెట్టిచాకిరి విముక్తికై పేద ప్రజల పక్షాన పోరాటం చేసి 1946 లో రజాకార్ల గుండాల చేతిలో మరణించిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, వారి పోరాట స్ఫూర్తితో రైతాంగ సాయుధ పోరాటం కొనసాగి లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచబడిందని అందుకే నేటి తరానికి ఆయన పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని, వారి పోరాట స్ఫూర్తి ప్రజలకు తెలియజేయడం కోసం వారిని స్మరించుకోవడం కోసం గూడూరులో వారి విగ్రహం ఏర్పాటు చేసి ఆయన చరిత్ర గుర్తుండేలా ఈ విగ్రహ నిర్మాణం చేస్తున్నామని, వారి ఆశయాల కోసం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు మండల ఉపేందర్, విగ్రహ దాత చీర భిక్షపతి, విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కుండే కిషన్, ఉపాధ్యక్షులు చిట్టి కుమార్ స్వామి, కార్యదర్శి పోతురాజు రవి, కోశాధికారి కోర దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్ ఆడ వీరన్న, వైస్ ఎంపీపీ మాజీ టిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్, ఎంసీపీఐ(యూ) పార్టీ మహబూబాద్ జిల్లా సహా కార్యదర్శి నూకల ఉపేందర్, స్థానిక మాజీ సర్పంచ్ నునావత్ రమేష్, మాజీ ఎంపీటీసీ కత్తి స్వామి, వాంకుడోత్ కొమ్మాలు ఏపూరి రవీందర్ రెడ్డి తోపాటు కురుమ సంఘం జిల్లా నాయకులు ముదిగిరి పెద్ద సాంబయ్య, బండి వెంకన్న, ముదిరి మల్లయ్య, చిన్న సాంబయ్య, మండల కొమురయ్య, మంగ చేరాలు తదితరులు పాల్గొన్నారు.



పథకాలు పొందిన అధికారులకు ఎస్పీ అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 3,4 తేదీలలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో పథకాలు పొందిన వారిని జిల్లా ఎస్పీ సునీల్ రామ్‌నాథ్‌కేకన్ అభినందించారు బాంబ్ స్క్వాడ్ కు 6 గోల్డ్ మెడల్స్ (రామయ్య (2)గోల్డ్, అంజయ్య (1)గోల్డ్, నగేష్ (1)గోల్డ్ , మహేష్ (1)గోల్డ్ (1)బ్రాంజ్ , యాకయ్య (1)గోల్డ్ , వెంకటయ్య (1)బ్రాంజ్ తో ఛాంపియన్ షిప్), ఫోరెన్సిక్ మెడికల్ క్రైమ్ ఫోటోగ్రఫీ విభాగంలో ఎస్సై రమాదేవికి సిల్వర్ (1) క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సీమినల్ శ్రీక బ్రాంజ్(1) ప్రోగ్రామింగ్ ఎబిలిటీ- ఎస్సైఅరుణ్ కుమార్ (1)బ్రాంజ్, కంప్యూటర్ అవేర్‌నెస్‌లో శ్రీకాంత్ కు(1)గోల్డ్, ఆఫీస్ ఆటోమేషన్ శ్రీకాంత్ (1)బ్రాంజ్, ఒబ్జర్ వేషన్ టెస్ట్ శ్రీకాంత్‌కు (1)గోల్డ్, నార్కోటిక్ డాగ్ శివరాజ్ కు (1)సిల్వర్, పోలీస్ పోట్రైట్ మధుకు (1)బ్రాంజ్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను పతకాలు గెలుచుకున్న వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వారికీ అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు అనిల్, సోములు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగ బాలికకు వీల్ చైర్ అందజేత..

నవతెలంగాణ-మహబూబాబాద్

సీరోల్ మండల కేంద్రానికి చెందిన దివ్యంగ బాలిక కన్నబోయిన శ్రావ్య పుట్టుకతోనే దివ్యంగులారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన హోప్ స్టెప్ ఫౌండేషన్ సంస్థను సంప్రదించడంతో వెంటనే స్పందించి దాతల సాయంతో వీల్ చైర్ సమాకూర్చి మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదిగా బాలికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోప్ స్టెప్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్, ఎస్పీ పీఆర్‌వో కుశల్, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి సంస్థ సభ్యులు దుగ్గి రమేష్, ధనుష్, దీక్షిత్‌లు పాల్గొన్నారు.





దళిత యువకుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-గార్ల:

సద్దుల బతుకమ్మ పండుగా రోజున సిద్దిపేట జిల్లాలోని మద్దూరు మండలంలో బతుకమ్మ వేడుకలను చూడడానికి వచ్చిన దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ డోర్నకల్ మండల అధ్యక్షుడు పెంట్రిక వెంకట్రాములు డిమాండ్ చేశారు. మండలంలోని గొల్లచర్ల క్రాస్ రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఆధ్వర్యంలో దళితులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా గ్రామాల్లో దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల హక్కుల చట్టాలను పటిష్ఠంగా అమలు చేయకపోవడం వలన ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని చెప్పారు. దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గూడూరు వెంకన్న, చంద మహేష్, ఐలన్న, సాగర్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడిగా వెంకటేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

జనసేన మండల అధ్యక్షుడిగా చిట్యాల గ్రామానికి చెందిన దేశెట్టి వెంకటేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెల్తూరి నగేష్, సలహాదారు పల్లెర్ల రమేష్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కసరబోయిన రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గడ్డల అశోక్, నారబోయిన రజనీకాంత్, సలహాదారుడిగా మొగలగాని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడిగా మహేష్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా ఆవుల రమేష్‌లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో జనసేన బలోపేతానికి కషి చేస్తానని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, పవన్ కళ్యాణ్ ఆయశ సాధనకు పాటుపడుతానన్నారు. తనపై నమ్మకంతో భాద్యతలు అప్పగించిన నియోజకవర్గ, జిల్లా నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సందీప్, గౌతమ్, యశ్వంత్, దేవేందర్, అఖిల్, సందీప్, మహేష్, వంశీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకు కొవ్వొత్తులతో నివాళులు

నవతెలంగాణ-గార్ల:



ప్రముఖ వ్యాపార వేత్త రతన్ టాటా మతికి గణేష్ యువసేన అధ్వర్యం లో స్థానిక నెహ్రూ సెంటర్ లో కొవ్వత్తులతో గురువారం ఘనంగా నివాళుల ర్పించారు.రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని, ఎన్నో సంస్థలు ఏర్పాటు చేసి వేలాదిమంది కి ఉపాధి అవకాశాలు కల్పించారని చెప్పారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఉద్యోగులను తొలగించకుండా గొప్ప మనసును చాటు కున్నారని రతన్ టాటా సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో గణేష్ యువసేన సభ్యులు కాల విశాల్ జైన్, పతంగి ప్రవీణ్, జిల్లా నాగరాజు, ఉపేందర్, కత్తి కోటేశ్, నలమాస సాయి, కత్తి నాగరాజు, ఆలవల పవన్ సోమంత్, తాళ్ళపల్లి రోహిత్ వర్మ, తాళ్లపల్లి ప్రవంత్, తాళ్లూరి నవదీప్, జి జగదీష్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి రెడ్యానాయక్ పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు



చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ అబ్బాస్ అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందగా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అబ్బాస్ కుటుంబాన్ని పరామ ర్శించారు. మనోధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. ఈకార్య క్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడి యా అధ్యక్షులు బాధావత్ సురేష్, మాజీ కో ఆప్షన్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ..



నవతెలంగాణ-గూడూరు

ఎంసీపీఐ(యూ) పార్టీ గూడూరు మండల కార్యదర్శి కామ్రేడ్ బంధాల వీరస్వామి కోడలు బందల యమున ఇటీవల మృతి చెందగా మండల కేం ద్ర ంలోని చంద్రుగూడెంలో శుక్రవారం ఎంసీపీఐ(యూ) నాయకులు పరామర్శించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కమిటీ పక్షాన 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకల ఉపేందర్, ఎంసీపీఐ(యూ)పార్టీ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు కటకం బుచ్చి రామయ్య, గుండ గాని సత్తయ్య, ఈసం రామయ్య, బందెల శ్రీకాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
శనివారం | అక్టోబర్ 12, 2024 | www.navatelangana.com

వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో సిద్దిపేట షెల్ ఇన్ఫోటెక్, ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహాయ సహకారాలతో ఎంపీడీఓ జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు 20 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క హాజరై వృద్ధులకు, వికలాంగులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం సద్దుల బతు కమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతు కమ్మ సంబరాలు నిర్వహించారు. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ భూపా లపల్లి ఏరియా ఇన్‌చార్జి పెద్ది పృథ్వి నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జిల్లా కేంద్రంలోని మూడు ఇంపాక్ట్ క్లబ్బుల అధ్యక్షులు ఆచార్య జ యశంకర్ క్లబ్ అధ్యక్షులు పృథ్వి, స్వామి వివేకనంద క్లబ్ అధ్యక్షులు గూడూరు నరేందర్ రెడ్డి, మహర్షి ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ భూ పాలపల్లి అధ్యక్షులు కాగితపు శ్రీనివా సచారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీ, అయ్యప్ప ఆలయంలో, సుభాష్ కాలనీ సాయిగణేష్ ఉత్సవ కమిటీ, జీఎంఆర్ నందనవనంలో ఉత్తమ బతకమ్మలను ఎంపిక చేశారు. దాతలు మంజునాథ టెక్ టై ల్స్, స్వప్న సిల్క్స్ , భవాని సూపర్ మార్కెట్, సంకల్ప్ ప్రైమ్ స్కూల్, తేజస్విని జూనియర్ కాలేజ్ వారి సహాయ సహకారాలతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్స్ బిల్ల రాజిరెడ్డి, ఎమ్మెస్ మూర్తి, పాశికంటి శ్రీని వాస్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గత తొమ్మిది రోజుల నుండి అంగరంగ వైభవంగా అన్ని గ్రామాలలో మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిం చారు. ఎంగిలిపూలు నుండి సద్దుల బతుకమ్మ వరకు తెలంగాణ సాంస్కృతికి అద్దం పెట్టినట్టుగా రకరకాల పేర్లతో తీర్కొ పూలతో బతుకమ్మలు పేర్చి ఆడపడుచులు ఎంతో వైభవంగా బతుకమ్మ ఆడారు. గురువారం చివరి రోజు ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క టైం ప్రకారం రాత్రి నాలుగు గంటల వరకు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. చెరువుగట్టు వద్ద గోదావరి వద్ద బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

బైక్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ మండలంలోని నాచారం గ్రామ సీనియర్ నాయకుడు బండారి చిన్న ముత్తయ్య ఇటీవల నూతనంగా కొనుగోలు చేసిన బైక్‌ను శు క్రవారం ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించి నడి పారు. ఈ కార్యక్రమంలో నాచారం బూత్ కమిటీ అధ్యక్షులు కన్నూరి అశోక్ కాంగ్రెస పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ శ్రీనివాస్, దొగ్గేల సదా నందం, సంపత్, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనలో అందరు భాగస్వామ్యం కావాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యం కావాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...గంజాయి, గంజాయి, డ్రగ్స్, రహిత జిల్లాగా మార్చాలన్న సంక ల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేపడుతూ, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. గంజాయి సేవించే, రవా ణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో గంజాయి విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని, ఇప్పటికే గంజా యి, డ్రగ్స్‌కు అలవాటుపడి ఇబ్బందులు ఎదుర్కొంటే, వెంటనే, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ కు తర లించాలని అన్నారు. మంచి వైద్య బృందంతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. జిల్లాలో మత్తుకు బానిస అయి ఇబ్బంది పెడుతున్న వారి వివరాలు పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నట్టు తెలిపారు.

క్రీడాకారిణి కావేరి జ్యోతికి ఐటీ శాఖ మంత్రి చెక్కు అందజేత

నవతెలంగాణ-పలిమెల

మండల కేంద్రానికి చెందిన కావేరి జ్యోతి పారా త్రోబల్ అథ్లెటిక్స్ క్రీడలో అం తర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ ఆటల్లో పాల్గొనేందుకు యువతికి రూ. లక్ష ఖర్చు అవుతుంది. యువతి తల్లి దండ్రులు నిరుపేదలు కా వడంతో డబ్బు సమకూర్చడం వారికి భారంగా మారింది. ఈ విషయాన్ని పలిమెల యూత్ నాయకులు దందేర రాజేందర్ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు వివరించారు. మంత్రి స్పందించి యువతికి ఉన్న లక్ష రూపాయల సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.1,19,000 చెక్కును శుక్రవారం మంథని మండలం అడవిసోమనపెల్లి గ్రామంలో యువతకు అందించారు. క్రీ డలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దేశానికి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. మంత్రితో పాటు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, పలిమెల యూత్ అధ్యక్షుడు దందేర రాజేందర్ ఉన్నారు.



రేషన్ కార్డులు అందక పరేషాన్ !

లాగిన్ పునర్‌ప్రారంభానికి లభించని గ్రీన్ సిగ్నల్

కార్యాలయాల, మీ సేవా కేంద్రాల చుట్టూ పేదల చక్కర్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇ వ్వాలని నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 2 నుంచీ దర ఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించింది. తీరా అది రద్దు కావడంతో వందలాదిమంది నిరాశ చెందారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే చేపట్టడంతో రేషన్ దరఖాస్తుల స్వీకరణ ఆగినట్లుగా తరువాతైనా దర ఖాస్తులు స్వీకరిస్తారోమోని అర్హులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈసారి కూడా కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించే పరిస్థితి కనిపించడం లేదు. అక్టోబర్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించిన సర్కారు పది రోజులు దాటినా ఆన్లైన్ లాగిన్ పునఃప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం అను మానాలకు తావిస్తోంది. మరో వైపు వారం రోజుల క్రితం ఫ్యామిలీ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టుగా అసెం



బ్లీ నియోజకవర్గానికి ఒక కాలనీ చొప్పున సర్వేకు శ్రీకారం చుట్టడంతో ఇప్పట్లో కొత్త రేషన్ కార్డు దర ఖాస్తుల స్వీకరణ లేనట్లుగానే తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన పది మాసాల నుంచి ప్రజ లను ఆశల పల్లకిలో విహరింపజేస్తోంది. తాజాగా పరిస్థితి చివరి దశకు వచ్చినట్లు పేదలు భావించినా.. తిరిగి అదే పరిస్థితి పునరావ ృతమవుతోంది. నిరు పేదలు మాత్రం సర్కిల్ ఆఫీసులు, మీ సేవ కేంద్రాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. సివిల్ సప్లయ్ అధి కారులకు సైతం స్పష్టత కరువైంది. మండల పరిధిలో ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు.

మొత్తంమీద సుమారు 1229 పైగా కుటుంబాలకు రేషన్ కార్డులు లేనట్లు తెలుస్తోంది. మండలంలో 25 వేల జనాభా ఉండగా అందులో దారిద్ర్య రేఖకు దిగువన 10,135 వరకు కుటుం బాలు ఉన్నట్లు అంచనా. అందులో 8,906 కుటుం బాలు మాత్రమే తెల్లరేషన్ కార్డులు కలిగి ఉన్నాయి. మిగతా 1229 కుటుంబాలు రేషన్ కార్డులు లేక సం క్షేమ పథకాలు వర్తించక ఆందోళన చెందుతున్నారు.

డాటా ఎంట్రీ కాని దరఖాస్తులు...

మండలంలో ఇప్పటికే సుమారు 1200 కుటుంబాలు కొత్త కార్డుల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నాయి. అవి ఆఫ్లైన్లో దరఖాస్తులు కావడంతో కనీసం డాటా ఎంట్రీ కూడా కానట్లుగా తె లుస్తోంది. పౌరసరఫరాలశాఖ ఆన్లైన్లోనే దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఆ శాఖ పరిగణనలోకి తీసుకోలేదని సమాచారం.

క్రీడల వల్ల స్నేహాభావం పెంపు : ట్రైనీ ఎస్సై చందు

నవతెలంగాణ-గోవిందరావుపేట



క్రీడల వల్ల యువతలో స్నేహాభావం పెంపొందుతుందని పసర ట్రైనింగ్ ఎస్ఐ చందు అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో రెండు రోజుల క్రితం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ చందు హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, దేహదారుర్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఓటమినిస్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ క్రీడలలో ప్రథమ, ద్వితీయ బహుమతులను లక్ష్మీపురం గ్రామం టీం గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



యువత అసాధ్యాలను సుసాధ్యాలు చేయాలి

- లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

యువశక్తికి చిరునామాగా నిలిచిన దేశ యువత పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే అసాధ్యాలు సహితం సుసాధ్యాలు అవుతాయని రిటైర్డ్ ప్రిన్సిపల్, లీడ్ ఇండియా-2047 అధ్యక్షులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బూరుగుమళ్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ఆరుగురు యువతీ యువకులకు ఘన సన్మానం చేసి మాట్లాడారు. చదువులకు పేదరికం అడ్డుకాదని, ఎదగాలనే కసితో కృషి చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక సులభం అవుతుందని అన్నారు. కన్న తల్లితండ్రులు, గురువులను నమ్మిన యువత లక్ష్య సాధనలో సఫలం అవుతారని అంటూ, నేటి డిజిటల్ యువత నైపుణ్యాలకు పదును పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గత కొన్ని ఏండ్లుగా బూరుగుమళ్ల గ్రామ యువత అధిక సంఖ్యలో ఉద్యోగాలకు ఎంపిక కావడం శు భ పరిణామమని, ఆఫీసర్ స్థాయి ఉద్యోగాల ఎంపిక విషయంలో శ్రద్ధ వహించాలని కోరారు. సమన్వయ కర్త మహేందర్ మాట్లాడుతూ మన గ్రామానికి సత్కీర్తిని తెచ్చిన యువత నేటి గ్రామ విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పౌరులు బొబ్బాల ప్రతాపరెడ్డి, శేషగిరి స్వామి తదితరులు ఉద్యోగాలకు ఎంపికైన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన ఆరుగురు యువత జెల్ల శ్రీనాథ్ (పోలీసు శాఖ), పున్నం నవీన్ (ఫైర్ ఆఫీసర్), జోలెం నాగరాజు (టిజిటి టీచర్), గోరంట్ల కిషోర్ (అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్), ఓరుగంటి శ్రీకాంత్ (వ్యవసాయ అధికారి), బొమ్మినేని రవలి (ఎస్‌జిటి టీచర్)లకు లీడ్ ఇండియా, లయన్స్ ఇంటర్నేషనల్ పక్షాన తల్లితండ్రుల సమక్షంలో ఘనం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పౌరసమాజం అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు.



మంత్రి సీతక్కకు చీర బహూకరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

విజయదశమి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఇంటి ఆడబిడ్డగా మంత్రి సీతక్కని మర్యాదపూర్వకంగా కలిసిన పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి చీరను కానుకగా అందించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా, బతుకమ్మ పండగ సందర్భంగా మంత్రి సీతక్కకు చీరను బహూకరిస్తున్నట్టు ఎల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, పసర గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యను అందించడానికి ప్రభుత్వం చొరవ

నిరుద్యోగులకు నైపుణ్యంపై శిక్షణ తరగతులు

ఇంచర్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



విద్యా వ్యవస్థను మెరుగుపరచి, అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యార్థులకు విద్యా బోధన అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయంలో భాగంగా సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రాతో కలసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యాధు నికంగా నిర్మించే సమీకత గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఒకే ఆవరణలో భోధన చేపట్టనున్నట్టు తెలిపారు. ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతత్వంలో మొదటి దఫా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి నిం ణయించి ములుగు నియోజకవర్గానికి నూతన పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందన్నారు. అన్ని కులా లకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఒకేచోట విద్యను అభ్య సించడంతో పాటు క్రీడల్లో ఉన్నత స్థాయి ఎదగడానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతోపాటు ,అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. ములుగు జిల్లాలో 25ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్‌లు, లైబ్రరీలను ఏర్పాటు చేనున్నట్లు తెలిపారు. కుల, మత, వర్గ అంతరాలు లేని విద్యా సౌధంలో క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్‌తో పాటు బాస్కెట్ బాల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటుచేసి విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

పదేండ్ల కాలంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించకుండా గత పాలకులు నిర్లక్ష్యం వహించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే చరిత్రలో ఎక్కడో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతిగతుల్లోనే ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో రానున్న రోజులలో నైపుణ్యం శిక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండు నిర్మాణం, ఎటునాగారం మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల, గిరిజన యూనివర్సిటీని మంత్రులతో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. నూతనంగా చేపట్టిన ఇంటిగ్రేట్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాణ్యతతో సంవత్సరంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.

గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఐటిడిఏ ద్వారా 43 మందికి లాప్టాప్‌లు అందజేయడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. అంతకుముందు ములుగు మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారి కార్యాలయంలో షెల్ ఇన్ఫోర్టెక్ సౌజన్యంతో 100 మందికి దసరా స్పెషల్ రేషన్ కిట్స్, 100 దుప్పట్లను మంత్రి, కలెక్టర్‌తో కలిసి నిరుపేదలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపి డి ఓ, తహసిల్దార్, ఏపిఓ, ఎంపిఓ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు మార్గం చూపేందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ భవిష్యత్ తరాలకు మార్గం చూపే దిశగా ఏర్పాటు చేయడానికి,ముందుకు వెళ్తున్నా మని మంత్రి కొండ సురేఖ అన్నారు. వరంగల్ ఉర్సుగుట్ట రంగలీల మైదానంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఏర్పాటుకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 25 ఎకరాల స్థలంలో అత్యాధు నికమైన వసతులతో భవనాన్ని ఏర్పాటు చేయు టకు డిజైన్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వారం రోజుల కిందట అనుకున్న వెంటనే శంకు స్థాపన చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. 2500 మంది విద్యా ర్థులు ఉండడానికి,ఉపాధ్యాయులకు క్వాటర్స్ కూడా నిర్మించే విధంగా నిపుణులైన ఇంజనీర్లతో డిజైన్స్ చేపిస్తామని అన్నారు. సమీకత రెసిడెన్షియల్ లో చదవడం వల్ల విద్యార్థులు అదరూ సమానమే అనే భావన కలుగుతుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యార్థి దశలో ఎన్నో అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో చదివి రాజ్యాంగ నిర్మాత అయ్యారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం ను ప్రజలు తిరస్కరించారని, ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు తిరస్కరించకూడదని ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ముందుకు పోతున్నారని చెప్పారు. గతంలో శాయంపేటలో 13 ఎక రాల భూమిని కొండా మురళీదర్‌రావు తల్లిదండ్రుల పేరు మీద దానం చేశారని తెలిపారు. శాయంపేట, గీసుకొండ లో భూమిని దానం చేసి ఎంజెపిఎస్, కస్తూర్బా గాంధీ విద్యాలయాల ఏర్పాటుకు తమ ప్రయత్నం చేశామని అన్నారు. చాల మంది అందులో చదు వుకొని డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యా రని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల పున: ప్రారం భానికి ముందే మరుగు దొడ్లు, మంచినీటి సదుపా యం విద్యుదీకరణం వంటి మౌలిక వసతులను ఏర్పా టు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్లు మరుపల్లి రవి, బసవరాజ్ కుమార్, సురేష్ జోషి, పల్లం రవి, వస్కుల బాబు, కాంగ్రెస్ నాయ కులు నవీన్ రాజ్, ఆయుబ్, మీసాల ప్రకాష్, ఎలుగం సత్యనారాయణ, చిప్ప వెంకటేశ్వర్లు, బొట్ల ప్రసాద్, జాషువా పాల్గొన్నారు.

రోడ్డుపై పడిన చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

ద్విచక్ర వాహనంపై నలుగురు ప్రయాణం..

ఒకరు మతి.. ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాలం భూపతిరావు (32) తాడ్వాయి మండలం బీరెల్లి- కాటాపూర్ రోడ్డు బంజర వద్ద రోడ్డుపై పడి ఉన్న చెట్టుకు ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా ముగ్గురు తీవ్ర గాయాల పాలైన సంఘ టన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు మండలం ఫెరిడో రిసోర్స్ బోగత హోటల్ విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులు హీరో గ్లామర్ ద్విచక్ర వాహనంపై కాటాపూర్ వెళ్తున్నారు.ఈ క్రమంలో బంజర ఎల్లాపూర్ గ్రామం వద్ద రోడ్డుపై అడ్డంగా భారీ చెట్టు పడింది. దీంతో ద్విచక్ర వాహనంపై చెట్టును ఢీకొట్టడంతో యాలం భూపతిరావు అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా విజేందర్‌రెడ్డి, సందీప్, అరవింద్ అనే ముగ్గురు వ్యక్తులు తీవ్రగాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, హుటాహుటిన తన బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఫెరిడో రిసోర్స్ హోటల్స్ మేనేజ్మెంట్ ఉద్యోగుల పట్ల సరైన శ్రద్ధ లేకపోవడం, నిర్లక్ష్యం వల్లే ఒకరు మృతి చెందారని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. అసలు ఫెరుడు రీసెర్చ్ హెూటల్స్‌లలో ఏం జరుగుతుందో,ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరారు.

